# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, 21 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## భూదోపిడీపై ఫోరెన్సిక్ ఆడిట్

### భూభారతి చట్టం.. ప్రతిఒక్కరికీ చుట్టం



ఆర్వోఆర్- 2024 బిల్లు చట్టంగా మారితే, ధరణి ముసుగులో తాము చేసిన బాగోతాలు ఎక్కడ బయటపడతాయేమోనన్న భయంతో బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలో అరాచకానికి పాల్పడ్డారు. వారి తప్పులు బయటపడితే తెలంగాణ ప్రజలు భవిష్యత్‌లో వారిని రాష్ట్రంలో ఉండనీయరన్న ఉద్దేశంతోనే భూభారతి చట్టాన్ని ఆమోదించకుండా అడ్డుకున్నారు. సహచర సభ్యులు మాట్లాడుతుంటే బీఆర్ఎస్ సభ్యులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. సభలో ఏదిచేసినా ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి, చెల్లుబాటు అవుతుందన్న ఆలోచనతో వారు వ్యవహరిస్తున్నారు. భూభారతి బిల్లును అసెంబ్లీ ఆమోదిస్తున్నందుకు నాకు సంతోషంగా ఉంది. బిల్లుకు ఆమోదం లభించడంతో నా జన్మ ధన్యమైంది. - రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# ఈ-రేసులోకి ఈడీ

### ఏసీబీ కేసు వివరాలను తెలుసుకుంటున్న ఈడీ

### కేటీఆర్ మెడకు మనీలాండరింగ్ కేసు!



**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఇప్పటివరకు రాష్ట్రానికే పరిమి తం అయ్యిందనుకుంటున్న ఏసీబీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదుచేసిన కేసు వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలుసుకుంటోంది. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో ఇప్పటివరకు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న ఈడీ.. ఏసీ బీ కేసు నమోదుచేయగానే రంగప్రవేశం చేసింది. ఇందులో భాగంగానే ఏసీబీ నమోదుచేసిన కేసు తాలూకు ఎఫ్ఐఆర్, కేసు వివరాలు, అధికారుల నుంచి వచ్చిన రికార్డులు, వివరణలు, కేటీఆర్ విచారణకు గవర్నర్‌నుంచి వచ్చిన అనుమతి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి వచ్చిన లేఖ.. తదితర కాపీలనుకూడా ఏసీబీ అధికారులను ఈడీ అధికారులు అడిగినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఫార్ములా ఈ-రేస్ కేసులో భారీగా అవినీతి జరిగిందనే దానిపై ఏసీబీ కేసు నమోదు చేయగా.. ఇందులో రూ. 46 కోట్ల మేర విదేశీ కరెన్సీ రూపంలో చెల్లింపులు జరపడంపై ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెం ట్ డైరెక్టరేట్ దృష్టి సారించనున్నట్టు తెలుస్తుంది. ఈ అంశాన్ని ఆధారంగా చేసుకునే ఏసీబీ నుంచి ఎఫ్ఐఆర్, ఇతర సమాచారాన్ని, రికార్డులను ఈడీ అడిగినట్టు తెలు స్తుంది. ఇటు ప్రభుత్వం నుంచిగానీ.. అటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నుంచిగానీ ఎలాంటి అనుమతిలేకుండానే

## 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు


- బీఆర్ఎస్ నేత క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు
- విచారణ 27కు వాయిదా
- దర్యాప్తునకు సహకరించాలని ఆదేశం
- ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని ఉత్తర్వులు

**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఫార్ములా ఈరేసు స్కాంలో ఏసీబీ నమోదు చేసిన కేసులో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఈనెల 30 వరకు అరెస్ట్ చేయొద్దంటూ శుక్రవారం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కేసు దర్యాప్తును మాత్రం కొనసాగించవచ్చని, దర్యాప్తునకు కేటీఆర్ సైతం సహకరించాలని ఆదేశించింది. తన వద్ద ఉన్న పత్రాలను వెంటనే ఏసీబీకి అందజేయాలని సూచించింది. ఎఫ్ఐఆర్‌లో కొన్ని ప్రాథమిక అంశాలు నమోదు కాలేదని, ఈ- రేసుకు సంబంధించి ప్రభుత్వం సదరు కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాలను పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది దీంతో కోర్టు తన విచక్షణాధికారంతో బీఎన్ఎస్ 482 కింద మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తేల్చిచెప్పింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్‌కు నోటీసులు జారీ


### ధరణిలో భూముల లెక్కలు క్రిమినల్స్ చేతుల్లోకి

- తెలంగాణ ప్రజల హక్కు కాపాడేందుకే 'భూభారతి'
- ఒడిశాలో ఫెయిలైనా ధరణిని తెలంగాణపై రుద్దారు
- విదేశీ కంపెనీలకు ధరణి నిర్వహణ బాధ్యతలు
- ధరణి అద్భుతమైతే బీఆర్ఎస్ సభ్యులు సభలో ఉండాలిగా..
- బండారం బయట పడుతుందనే తొండి పంచాయితీ: రేవంత్

# భూభారతికి ఆమోదం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** తెలంగాణలో ఎన్నో ఏళ్లుగా సమస్యలన్నీ భూమి చుట్టే ముడిపడి ఉన్నాయని, ఎందరో యోధులు భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటం చేసి అమరులయ్యారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అర్హులైన భూ యజమానులందరి హక్కులు కాపాడేందుకే భూ భారతి చట్టాన్ని సభలో ప్రవేశపెట్టామన్నారు. చర్చ జరగడం ద్వారా తెలంగాణ రైతులకు ఉపయో గపడే చట్టాన్ని తీసుకురావాలని భావించామని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అహం కారంతో చర్చను అడ్డుకోవాలని ప్రయత్ని స్తుందని విమర్శించారు. శుక్రవారం శాసనసభా సమావేశాల్లో భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. తెలంగాణ ప్రజలు భూమిని ఆత్మగౌర వంగా, హక్కుగా భావిస్తారని తెలిపారు. భూమి కోసం జరిగినా సాయుధ రైతాంగ పోరాటంలో రావి నారాయణరెడ్డి, ఆరుట్ల




### తొలి అడుగులోనే కేటీఆర్

## నైతిక విజయం

- అరెస్ట్ చేయొద్దనే హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు
- కేసులో బయటపడిన డొల్లతనం
- కంపెనీపై కేసు ఎందుకు పెట్టలేదు?
- కేటీఆర్‌పై ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేయం: హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 20:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని, ఇది కేటీఆర్ నైతిక విజయమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అక్రమంగా కేసులు బనాయించారని ఆరో పించారు. న్యాయస్థానం ఉత్తర్వులతో ప్రభుత్వ డొల్ల తనం తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు. హైదరాబా ద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. అసెం బ్లీలో సీఎం పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, సీఎంది కచ్చితంగా గోబెల్స్ ప్రచారమేనన్నారు. ఈ-రేసింగ్‌పై సభలో చర్చ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసా ద్‌కుమార్‌ను కోరినా, పట్టించుకోలేదని వాపోయారు. కేటీఆర్‌పై కేసు పెట్టొద్దని తాము అడగటం లేదని, అసెంబ్లీలో చర్చ పెట్టమని మాత్రమే అడిగామని స్పష్టం చేశారు. ఈ- రేసులో రూ.600 కోట్ల అవినీతి అంటూ సీఎం రేవంత్ అసత్యాన్ని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యల్లో ఎలాంటి నిజం లేద న్నారు. వాస్తవానికి ప్రభుత్వానికి రూ.700 కోట్ల సొమ్ము వచ్చిందని స్పష్టం చేశారు. రూ.700 కోట్ల జీఎస్టీలో 10శాతం



# అసెంబ్లీ ఆగమాగం

- ఫార్ములా ఈ-రేస్‌పై తీవ్ర గందరగోళం
- చర్చకు పట్టుబట్టిన బీఆర్ఎస్ సభ్యులు
- పోడియం వైపు దూసుకెళ్లిన ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఫార్ములా ఈ-రేసుపై ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులు పట్టుకుని చర్చకు పట్టారు. శాసనమండలిలోనూ బీఆర్ఎస్ సభ్యులు హంగామా సృష్టించారు. శాసనసభలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ భారతి బిల్లుపై ప్రసంగించకుండా అడ్డుకున్నారు. ఫార్ములా ఈ-రేసు అంశం ఒక వ్యక్తికి సంబంధించినదని, భూభారతి బిల్లు రాష్ట్ర ప్రజలకు చెందినదని స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. దీనితో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం, విమర్శలతో సభలో గందరగోళం ఏర్పడింది. స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఇతర సభ్యులు పేపర్లు చించి స్పీకర్‌పైకి విసిరివేశారు. వారిని మార్షల్స్ అడ్డుకుంటున్నా, తోసుకొని వెళ్లారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్ జాదవ్ పేపర్లు చించి సభాధిపతి వైపు విసిరారు. అదే సమయంలో కొందరు కాంగ్రెస్ సభ్యులు పేపర్లు చించి బీఆర్ఎస్ వైపు విసరడంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. పరిస్థితులు చూసి రెండుసార్లు సభను స్పీకర్ వాయిదా వేశారు. అయినా ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఈ-రేసుపై చర్చ జరిగేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని పేర్కొంటూ సభనుంచి వాకౌట్ చేశారు.

**ఇది సరికాదు: మంత్రి శ్రీధర్‌బాబు**

ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం భూభారతి చట్టం తీసుకొస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభను తప్పు దారి పట్టించడం సరికాదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వ్యవహరించాల్సిన తీరు సరికాదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై ఒక వ్యక్తికి సంబంధించిన అంశమని, ఏసీబీ వద్ద కేసు ఉందని, దానిని సభలో ఏవిధంగా చర్చిస్తారని మంత్రి ప్రశ్నించారు. భూభారతి చట్టంపై చర్చ జరిగిన తరువాత ప్రతిపక్ష సభ్యులు కోరిన అం శాలపై చర్చించవచ్చునని తెలిపారు. అయినా బీఆర్ ఎస్ సభ్యులు ఈరేసుపై పట్టువదలకుండా, దానిని చర్చించిన తరువాతే ఇతర అంశాలపై సభను నడిపించాలని నినాదాలు చేశారు.

**మండలి మూడుసార్లు వాయిదా**

శాసనమండలిలో బీఆర్ఎస్ సభ్యులు హంగామా సృష్టించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల కార్పొరేషన్ బిల్, తెలం గాణ మున్సిపాలిటీస్ బిల్,

# నాణ్యత కరువైంది

- కేసీఆర్ ఆదేశాల వల్లే ప్రాజెక్టు స్థలం మార్చారు
- కేంద్ర జల్‌శక్తి సలహాదారు వెదిరె శ్రీరాం
- నాకు సంబంధం లేదు: వికాస్‌రాజ్
- దోపిడీకి కేరాఫ్ కాళేశ్వరం: ఎమ్మెల్సీ కోదండరాం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** కాళేశ్వరం కమిషన్ విచారణకు శుక్రవారం ఎమ్మెల్సీ కోదండరాం, కేంద్ర జల్‌శక్తి సలహాదారు వెదిరె శ్రీరాం, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ హాజరయ్యారు. అవసరమైన పరీక్షలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు సంబంధించి ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) నిపుణుల కమిటీ నివేదిక ఇవ్వలేకపోయిందని కేంద్ర జల్‌శక్తి సలహాదారు వెదిరె శ్రీరాం కమిషన్ ఎదుట తెలిపారు. ప్రాణహిత చేవెళ్లను మార్చి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వెనక ఎవరి పాత్ర ఉందని కమిషన్ అడిగిన ప్రశ్నకు, అప్పటి తెలంగాణ సీఎం అని తెలిపారు. ఎన్డీఎస్ఏ చెప్పిన పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయలేదని వివరించారు. ఎన్డీఎస్ఏ సిఫారసు చేసినప్పటికీ బరాజ్ కింద ఉన్న గుంతలను పూడ్చివేశారని, దాంతో బరాజ్‌ల కింద జియో టెక్నికల్ డేటాను పూర్తిగా కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. మేడిగడ్డ బరాజ్ నిర్మాణం విషయంలో కనీస ఇన్వెస్టిగేషన్ చేయలేదని.. డేటా, డిజైన్స్, మోడల్స్

# తొలి అడుగులోనే కేటీఆర్ నైతిక విజయం

(మొదటి పేజీ తరువాయి)

నేరుగా రాష్ట్ర ఖజానాకు చేరుతుందని, ఇంకో 10 శాతం కేంద్రం ఖజానాకు చేరుతుందన్నారు. అంటే రాష్ట్రానికి రూ.70 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఆ రూ.70 కోట్లలో 2.102 శాతం డెవల్యూషన్ కింద మరో రూ.కోటిన్నర రాష్ట్ర ఖజానాలోనే జమ అవుతాయన్నారు. ఈ చొప్పున రూ. 71.50 కోట్లు ఖజానాకు దక్కేలా చేయడం తప్పా..? అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలోనే గతంలో ఢిల్లీలో జరిగిన కామన్ వెల్త్ గేమ్స్‌లో పెద్ద కుంభకోణం జరిగిందని గుర్తుచేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాలో తెలియక కాంగ్రెస్ తిమ్మిని బమ్మిని చేయాలని చూస్తోందన్నారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే దివాలాకోరు ప్రచారం మొదలు పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ చేతికి అధికార మార్పిడి తప్ప, ప్రజల జీవితాల్లో ఏం మార్పు వచ్చిందని ప్రశ్నించారు. ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిపై కేసులు పెట్టడం తప్ప సీఎంకు ఏమీ తెలియదని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, సీఎం అల్లుడు, బావమరిది బాగోతాలను కేటీఆర్ బయటపెడుతున్నందుకే కక్ష గడుతున్నారని ఆరోపించారు. ఈ-రేసు కేసులో ఏ-1 కేటీఆర్, ఏ-2 మరో అధికారి కాగా, మరి అసలు కంపెనీపై ఎందుకు కేసు పెట్టలేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ ప్రతిష్ఠ దిగజారే పరిస్థితి నెలకొన్నదని అభిప్రాయపడ్డారు. రైతులు, ఆటో డ్రైవర్లు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలపై కేసులు బనాయించడమే సీఎంకు తెలుసునన్నారు. చివరకు పోలీసులపైనా కేసులు పెట్టించారని మండిపడ్డారు. ఢిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ కావాలని కాంగ్రెసోళ్లు నిరసన వ్యక్తం చేస్తుంటే, గల్లీలో మాత్రం రాజ్యాంగ భక్షణ చేస్తున్నారని వర్ణించారు. హైడ్రా దెబ్బకు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. కేటీఆర్‌పై ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపే ప్రసక్తిలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై చోటే భాయ్ బడా భాయ్ బంధం బయట పడుతోందన్నారు. సివిల్ సప్లై విభాగంలో కుంభకోణం విషయమై మంత్రి పొంగులేటి ఇంట్లో జరిగిన ఈడీ దాడులను ఎందుకు బయటకు చెప్పడం లేదని ప్రశ్నించారు.

# అసెంబ్లీ ఆగమాగం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పంచాయతీరాజ్ బిల్‌పై చర్చను ప్రారంభించిన వెంటనే బీఆర్ఎస్ సభ్యులు ఫార్ములా ఈకార్ రేసుపై ఆందోళన చేపట్టారు. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కవిత, సత్యవతి రాథోడ్, వాణిదేవి, తక్కెలపల్లి రవీదర్, తాతా మధు, శంభీపూర్ రాజు, వెంకట్రామ్ రెడ్డితోపాటు పలువురు సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చారు. ప్లకార్డులు పట్టుకొని ఫార్ములా ఈ-రేసుపై కేసు అక్రమమని నినాదాలు చేశారు. '420 గ్యారెంటీల మీద ప్రశ్నిస్తే మా నాయకుల మీద కేసులా?..వద్దురా నాయనా ఓటుకు నోటు పాలన' అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు.

**దోషులను శిక్షించాల్సిందే: కాంగ్రెస్ సభ్యులు ఆందోళన**

ఒకవైపు బీఆర్ఎస్ సభ్యులు ఫార్ములా ఈకారు రేసుపై ఆందోళనలు చేపడుతున్న క్రమంలో...మరోవైపు కాంగ్రెస్ సభ్యులు సైతం దోషులను శిక్షించాల్సిందేనని వారు కూర్చున్న సీట్లలోనే నిలబడి ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, తీన్మార్ మల్లన్న, మహేష్ కుమార్ గౌడ్ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇరుపక్షాలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన శాసనమండలి 10.15 గంటల ప్రాంతంలో మొదటిసారిగా వాయిదా వేశారు. తిరిగి సభ మధ్యాహ్నం 2.45 గంటలకు ప్రారంభమైనప్పుడు, మున్సిపల్ బిల్లుపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతుండగా మరోసారి బీఆర్ఎస్ సభ్యులు వెల్‌లోకి వచ్చి ఆందోళన చేపట్టడంతో శనివారానికి వాయిదా పడింది.

# నాణ్యత కరువైంది

(మొదటి పేజీ తరువాయి)

విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని చెప్పారు. సరైన డీపీఆర్ లేకుండానే బరాజ్ నిర్మించారని ఆయన కమిషన్‌కు తెలిపారు. ఇన్వెస్టిగేషన్ లేకుండానే సీడీఓను డిజైన్స్ అడిగారని, సీడీఓ ఇచ్చిన డిజైన్స్ కూడా సరిగా ఫాలో అవ్వలేదని, కన్‌స్ట్రక్షన్ సైతం సక్రంగా చేయలేదని, డిజైన్లను ఇష్టానుసారంగా మార్చేశారని శ్రీరామ్ తెలిపారు. సీడీఓ ఇచ్చిన మోడల్స్ సక్రమంగా నిర్మాణం చేపట్టలేదని.. ఫలితంగా హైడ్రాలిక్, స్ట్రక్చరల్ సమస్యలు వచ్చాయన్నారు. సీడీఓకు సరైన సమాచారం ఇవ్వకుండా ఇవ్వలేదని తెలిపారు. క్వాలిటీ కంట్రోల్ సైతం అధ్వానంగా ఉందని, ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ కూడా ప్రొసీజర్ ప్రకారం లేదన్నారు. 2019 ప్రారంభంలోనే మేడిగడ్డలో సమస్యలను గుర్తించినా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఫలితంగానే నష్టం జరిగిందని అన్నారు. డిజైన్స్‌కు సీడబ్ల్యూసీ అనుమతి ఉందా అని కమిషన్ ప్రశ్నించగా.. లేదని, ఉన్నట్లుగా ప్రచారం చేశారని శ్రీరాం తెలిపారు. తుమ్మడిహట్టి వద్ద నీట లభ్యత ఉన్నా మహారాష్ట్రలో ముంపు వంక చూపిస్తూ ప్రాజెక్టు లొకేషన్‌ను మార్చేశారని శ్రీరాం పేర్కొన్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని అన్నారు. మూడు బరాజ్‌లు నీటి నిల్వకు ఉపయోగపడతాయా అని కమిషన్ ప్రశ్నించగా.. కేవలం రెగ్యులేట్ చేసేందుకు మాత్రమే పనికివస్తాయని శ్రీరాం తెలిపారు. అనంతరం మీడియాతోనూ ఆయన మాట్లాడారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఉంటే గ్రావిటీతో నీటి పారుదల ఉండేదని తెలిపారు. ఈ మూడు బరాజ్‌లు పనికివస్తాయా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఎస్ఏకు ఇచ్చే డేటాను బట్టి చెప్పగలమని అన్నారు.

**దోపిడీకి కేరాఫ్ కాళేశ్వరం: ఎమ్మెల్సీ కోదండరాం**

గత ప్రభుత్వానికి దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా కాళేశ్వరం ప్రాజెక్టు నిలిచిందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం కాళేశ్వరం కమిషన్‌కు వచ్చిన ఆయన విచారణ అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎల్లంపల్లి ఎత్తులో ఉంది కాబట్టి అక్కడికి నీటిని ఎత్తిపోసేందుకు ప్రాణహిత చేవెళ్ల ఎత్తిపోతల పథకాన్ని రిటైర్డ్ ఇంజనీర్లు ప్రతిపాదించారని ఆయన తెలిపారు.

# ఈ -రేస్‌లో అవినీతి జరగలేదు

**మంత్రి పొన్నం మాటల్లోనే ఆ విషయం తేలింది**
**హెచ్‌ఎండీఏ సొంతంగా డబ్బులు ఖర్చు చేయవచ్చు**
**నాపై పెట్టిన కేసును న్యాయపరంగా ఎదుర్కొంటా**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో చిట్ చాట్**



**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఫార్ములా ఈ- రేస్‌లో అవినీతి జరగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో తేలిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. హెచ్‌ఎండీఏ కార్పొరేషన్ చట్టంలో హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఎలాంటి కార్యక్రమానికైనా డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్‌ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతులు అవసరం లేదని చట్టంలో ఉందని ఆయన తెలిపారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో కొందరు ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. తనపై కేసు నిలవదని, లీగల్‌గా ముందుకు వెళ్లి కేసును ఎదుర్కొంటానని తెలిపారు.

# భూభారతికి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

కమలాదేవి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి దంపతులు, మల్లు స్వరాజ్యం, భీంరెడ్డి నర్సింహారెడ్డి, చాకలి ఐలమ్మ లాంటి వారెందరో అసువులు బాసారని గుర్తుచేశారు. తెలంగాణలో ఎప్పుడు ఏ ఉద్యమం వచ్చినా.. భూమి చుట్టూనే పోరాటాలు జరిగాయని తెలిపారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుకు కూడా కొంతమంది భూమిపై ఆధిపత్యం చెలాయించడమే కారణమని పేర్కొన్నారు. యజమాని హక్కులను కాపాడేందుకే గత ప్రభుత్వాలు చట్టాలు తీసుకొచ్చాయని చెప్పారు. ఇందిరాగాంధీ హయాంలో భూమిలేని పేదలకు అసైన్డ్ భూముల పట్టాలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. నిజమైన భూ యజమాని హక్కులను కాపాడాలని, లేకపోతే చదువులేని వారి భూములు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందన్నారు.

**ధరణి కేసీఆర్ కనిపెట్టింది కాదు...**

తన మెదడును రంగరించి ఒక అద్భుత చట్టాన్ని తీసుకొస్తున్నామని మాజీ సీఎం కేసీఆర్ ఆనాడు సభలో చెప్పినప్పుడు ఇక తెలంగాణలో భూ సమస్యలన్నీ తీరుతాయని తాను కూడా భ్రమపడ్డానని సీఎం చెప్పారు. తాను సృష్టించినట్టు చెప్పుకునే ధరణి పోర్టల్ కేసీఆర్ సొంతంగా కనిపెట్టింది కాదని స్పష్టం చేశారు. 2010లోనే ఒడిస్సాలో భూమికి సంబంధించిన సేవల కోసం ఈ- పేరుతో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి అప్పగించిందన్నారు. తెలంగాణలో కూడా కనీసం పేరు కూడా మార్చకుండా ధరణి పేరుతో మాజీ సీఎం కేసీఆర్ సేవలను ప్రారంభించారని ఎద్దేవా చేశారు. అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు ఈ- ధరణి పోర్టల్ ఇవ్వడాన్ని 2014లోనే కాగ్ తప్పుపట్టిందని గుర్తు చేశారు. అలాంటి లోపభూయిష్టమైన ధరణిని కేసీఆర్ ఎందుకు తెలంగాణ ప్రజలపై రుద్దారో ప్రశ్నించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. యువరాజు తన సన్నిహితులకే ధరణి దక్కేలాచేశారని చెప్పారు. 2018లో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌తోపాటు గాదె శ్రీధర్ రాజుకు చెందిన ఈ సెంట్రిక్, విజన్ ఇన్ఫోటెక్ సంస్థలు సంయుక్తంగా కాంట్రాక్టులో భాగస్వామ్యాన్ని దక్కించుకున్నాయని తెలిపారు.

**క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలకే...**

క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలో నిషేధించే విధానం ఉన్నప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం లెక్క చేయలేదని, భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించింది రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆ తరువాత ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సబ్సిడరీ కంపెనీ అయిన టెరాసిస్ ధరణి కాంట్రాక్టును దక్కించుకుందని చెప్పారు. ఈ టెర్రాసిస్ కంపెనీలో 99 శాతం షేర్లు ఫిలిప్పిన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ ఎస్జీ అనే సంస్థ రెండు దఫాలుగా 2021లో కొనుగోలు చేసిందని, మిగిలిన ఒక్క శాతం వాటా మాత్రం కేటీఆర్ మిత్రుడైన గాదె శ్రీధర్‌రాజు కొనుగోలు చేసినట్టు వివరించారు. ఒక్క శాతం షేరుతో శ్రీధర్ రాజు టెరాసిస్ కంపెనీకి సీఈవోగా నియమితులయ్యారని పేర్కొన్నారు. ఫాల్కన్ ఎస్జీ సంస్థలోని 100 శాతం షేర్లు సింగపూర్‌కు చెందిన ఫాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ కొనుగోలు చేసిందని, ఈ కంపెనీలో 100 శాతం వాటాను ఐదు కంపెనీలు కొనుగోలు చేశాయని స్పష్టం చేశారు. కానీ ఆ కంపెనీలన్నీ.. పన్ను ఎగవేతలకు, ఆర్థిక నేరాలకు స్వర్గధామంగా పేరుగాంచిన కెమెన్స్ ఐలాండ్స్ అనే దేశానికి చెందినవని వెల్లడించారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదని, అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారని విమర్శించారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్, భూ యజమానికి మధ్య ఉండాల్సిన డేటాను డిజిటల్ పోర్టల్ నెపంతో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టారని మండిపడ్డారు. తెలంగాణ రైతుల సంపూర్ణ డేటాను ఇతర దేశాల్లో ఆర్థిక నేరాల్లో ఇరుక్కుపోయిన సంస్థలకు అప్పగించి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఎంత తీవ్రమైన నేరమో, వారికి ఎలాంటి కఠినమైన శిక్ష వేయాలో తెలంగాణ ప్రజానీకం ఒక్కసారి ఆలోచించా లన్నారు. ఇతర రాష్ట్రాలకు సాంకేతికతను అందిస్తున్న పరిస్థితుల్లో తెలంగాణ ఉంటే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ధరణి నిర్వహణను విదేశీ కంపెనీలకు అప్పగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచే ధరణి నిర్వహణ...**

ధరణి కారణంగా అనేక ఎకరాల భూదాన్ భూములు, ప్రైవేట్ భూముల యజమానుల పేర్లు మారాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నిబంధనల ప్రకారం భూమికి సంబంధించిన యజమాని పేరు మార్చడానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని, ధరణి నిర్వహణ కూడా ప్రభుత్వ ఆఫీసు లేక రెవెన్యూ శాఖకు సంబంధించిన సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పని చేయాలన్నారు. కానీ ధరణి పోర్టల్ విజయవాడలో, బెంగుళూరుకు, ఈశాన్య రాష్ట్రాల నుంచి నిర్వహించేందుకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. వ్యక్తిగత సమాచారం సదరు వ్యక్తికి తెలియకుండా ఎవరికీ ఇవ్వొద్దని చట్టాలు చెబుతున్నాయని, కానీ కేసీఆర్, కేటీఆర్ ఇతర దేశాల వ్యక్తులకు ఈ సమాచారం అప్పగించి తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ సేవలను నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారాన్ని బదిలీ చేసేందుకు గాదె శ్రీధర్‌రావు సహకరించడం లేదని చెప్పారు. వారు ఎక్కడో విదేశాల్లో కూర్చోని ఒక్క బటన్ నొక్కితే తెలంగాణ భూములకు సంబంధించిన సమాచారమంతా క్షణాల్లో మాయమై పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లేందుకు చాలా సమావేశాలు నిర్వహించి భూ భారతి చట్టాన్ని సభ ముందుకు తీసుకొచ్చిందని స్పష్టం చేశారు.

## ధరణలో అర్ధరాత్రి కూడా రిజిస్ట్రేషన్లు...

ధరణిలో పగలు జరగాల్సిన రిజిస్ట్రేషన్‌లు అర్ధరాత్రి కూడా జరిగాయని, అర్ధరాత్రి రిజిస్ట్రేషన్‌లు చేసే వ్యవస్థ ఏ రాష్ట్రంలోనైనా ఉందా అని ప్రశ్నించారు. బండారం బయటపడుతుందనే శాసనసభలో చర్చ జరగకుండా ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. ఆనాడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి ఫిర్యాదు చేసినా లెక్కచేయకుండా తిమ్మాపూర్ భూదాన్ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేరు మీదకు మార్చారని, మా ప్రభుత్వం వచ్చాక వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని వివరించారు. ఎక్కడి నుంచైనా, ఏ పేరుకైనా మార్చేలా అధికారం సదరు సంస్థకు అప్పగించారని మండిపడ్డారు. మీరు ఏర్పాటు చేసిన ధరణి అద్భుతమైతే సభలో ఉండి మమ్మల్ని నిలదీయాల్సింది పోయి గందరగోళం చేయడమెందుకు అని ప్రశ్నించారు. 80వేల పుస్తకాల జ్ఞానంతో సృష్టించిన ధరణి గురించి మా ప్రభుత్వానికి సంపూర్ణంగా వివరించొచ్చు కదా అని ఎద్దేవా చేశారు. ఎట్టి పరిస్థితుల్లో చర్చ జరగొద్దని ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు తొండి పంచాయితీకి తెరలేపి సభ నుంచి బయటకు వెళ్లి పోయారని విమర్శించారు.

# ఈ-రేసులోకి ఈడీ



(మొదటి పేజీ తరువాయి)

నేరుగా రూ. 55 కోట్లను హెచ్‌ఎండీఏ ఈ నిర్వాహక సంస్థకు చెల్లించడం.. అందులోనూ రూ. 46 కోట్ల మొత్తాన్ని డాలర్ల రూపంలో చెల్లించడం.. మనీ ల్యాండరింగ్ కిందకు వస్తుందని, అందుకే పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈ అంశంపై ఈడీ కేసు నమోదుచేసే అవకాశం స్పష్టంగా కనపడుతోంది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో హెచ్‌ఎండీఏ నుంచి నేరుగా డాలర్ల రూపంలోకి డబ్బులను మార్చి ఎఫ్ఈఓకు చెల్లించడానికి అప్పటి మంత్రి కేటీఆర్ అనుమతిచ్చినట్టుగా ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ ఇచ్చిన వివరణలోనూ ఉన్నట్టు సమాచారం. దీనితోనే కేటీఆర్‌ను విచారించడానికి అనుమతి కోరుతూ.. ఏసీబీ నుంచి ప్రభుత్వం ద్వారా గవర్నర్‌కు లేఖ వెళ్లింది. దీనిని పరిశీలించిన గవర్నర్ విచారణకు అనుమతిస్తూ.. ప్రభుత్వానికి లేఖను పంపించారు. దీనిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తిరిగి ఏసీబీకి పంపించారు. ఇప్పుడు ఈ రికార్డుల న్నింటినీ ఈడీకూడా అడిగినట్టు తెలుస్తుంది. ఈ సమాచారమంతా సేకరించడం ముగియగానే.. లోతుగా పరిశీలించి ఈడీ కేసు నమోదు చేయనుంది. దీనితో కేటీఆర్ మెడకు ఈడీ కేసుకూడా చుట్టుకోనుంది.

**దెబ్బమీద దెబ్బ..**

బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. ఇప్పటికే గవర్నర్ అనుమతితో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇందులో ఏ1గా కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై కేసు నమోదు చేసింది. ఒకట్రెండు రోజుల్లోనే విచారణకు పిలిచి.. ఆపై అరెస్టు చేసే అవకాశం ఉందని అందరూ ఊహిస్తున్న సమయంలో.. హైకోర్టులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా ఈనెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేయడం కొంతలో కొంత రిలీఫ్ ఇచ్చే విషయమే. అయితే ఇదే సమయంలో ఈడీ ఈ కేసుపై ఆరా తీయడం.. వచ్చిన సమాచారం పరిశీలించి కేసు నమోదు చేయనున్న నేపథ్యంలో.. కేటీఆర్‌పై కేసు విషయం మరింత బిగుసుకుపోనుంది. పైగా.. గురువారం శాసనసభ సమావేశంలో భట్టి.. హరీశ్‌రావుల మధ్యన వాగ్బాణాల సమయంలో అకస్మాత్తుగా జోక్యం చేసుకున్న సీఎం.. ఔటర్ రింగ్ రోడ్డు కాంట్రాక్టుకు సంబంధించి సిట్‌తో విచారణకు ఆదేశిస్తున్నట్టు సభలోనే ప్రకటించారు. దీనితో బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై ఒక్కో కేసు తెరపైకి వస్తుండటం కూడా ఆయనకు ఇబ్బందులు తప్పవ నే సంకేతాలను వెల్లడిస్తున్నాయి. ఏదైమైనా ఫార్ములా ఈ-రేస్ కేసులో రంగంలోకి ఈడీ దిగడంతో.. కేటీఆర్‌పై కేసు నమోదు తప్పదని.. ఆపై విచారణకు పిలవడం ఖాయ మని.. గతంలో ఢిల్లీ లిక్కర్ వ్యవహారంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ విచారించిన తీరు.. మరోసారి రిపీట్ అయ్యే అవకాశాలే స్పష్టంగా కనపడుతున్నాయి.

# 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు చేసిన అత్యవసర లంచ్ మోషన్ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషన్‌పై విచారించే సమయం లేదని, ప్రధాన న్యాయమూర్తి ముందు ప్రస్తావించాలని సూచించారు. ఏసీబీ తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేస్తూ రోస్టర్ ప్రకారం విచారించాల్సిన న్యాయమూర్తి సెలవులో ఉన్నందున, లంచ్ మోషన్ పిటిషన్‌కు ప్రధాన న్యాయమూర్తి అంగీకారం అవసరమని స్పష్టం చేశారు. దీన్ని న్యాయమూర్తి తోసిపుచ్చుతూ సమయం అనుమతిస్తే విచారిస్తానని తేల్చిచెప్పారు. దీనిలో భాగంగానే జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ మధ్యాహ్నం తర్వాత విచారణ ప్రారంభించారు.

**ఒప్పందానికి ముందే చెల్లింపులు: ఏజీ సుదర్శన్‌రెడ్డి**

ఫార్ములా ఈ-రేస్‌కు సంబంధించి 2023లో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందే చెల్లింపులు జరిగాయని అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదించారు. ఒప్పందాలు జరుగుతాయని ముందే ఊహించినందుకే చెల్లింపులు జరిగాయన్నారు. దర్యాప్తుకు ముందే అన్ని అంశాలను ఎఫ్ఐఆర్‌లో పేర్కొనేందుకు, ఎఫ్ఐఆర్ ఏమైనా ఎన్‌సైక్లోపీడియా కాదని చమత్కరించారు. దర్యాప్త తర్వాత వెల్లడయ్యే విషయాల ఆధారంగానే ఎఫ్ఐఆర్‌లో నిందితులను చేర్చాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కేసు నమోదులో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు లేవని స్పష్టం చేశారు. ఆరోపణలు తీవ్రంగా ఉన్నందునే కేటీఆర్‌పై కేసు నమోదైందన్నారు. ఈ కేసులో ప్రాథమిక విచారణ జరగలేదన్న వాదన సరికాదని వాదించారు. అక్టోబరు 18న కేసుపై ప్రభుత్వానికి నివేదిక అందిందన్నారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సమాచారం అందించారన్నారు. ఈనెల 17న కేటీఆర్ విచారించేందుకు అనుమతులు వచ్చాయని స్పష్టం చేశారు. ఈ రేస్ నిర్వహించాల్సిన కంపెనీ గ్రేట్ బ్రిటన్‌కు చెందిదని, అన్ని అంశాలను పరిశీలించేందుకు, వాటిని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసేందుకు కొంత జాప్యం జరిగిందన్నారు. మొదటి ఒప్పందం 2022 అక్టోబరు 15న జరిగిందని, తర్వాత



2023 అక్టోబర్ 27న రద్దయిందని గుర్తుచేశారు. తర్వాత మళ్లీ 2023 అక్టోబర్ 30న ఒప్పందం కుదిరిందన్నారు. అయితే చెల్లింపులు మాత్రం ఇదే ఏడాది అక్టోబర్ 3, 11వ తేదీల్లో జరిగాయన్నారు. రెండు విడతలుగా రూ.54.88 కోట్లు హెచ్‌ఎండీఏ సాధారణ నిధుల నుంచి చెల్లింపులు జరగాయని, చెల్లింపులకు మంత్రిగా కేటీఆర్ ఆమోదం తెలిపారన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఐటీ కింద రూ.14 కోట్లు అదనం భారం పడిందన్నారు. రూ.10 కోట్లకు మించి చెల్లింపులు జరపాలంటే ప్రభుత్వం నుంచి హెచ్‌ఎండీఏ అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం కూడా ఇంత మొత్తం చెల్లించాలంటూ ఆర్థిక శాఖ ఆమోదం అవసరమన్నారు. ఇవేవీ లేకుండా రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా ఐఓబీ ద్వారా నేరుగా విదేశీ సంస్థలకు సొమ్ము చెల్లించారన్నారు. ఇక్కడ లాభాలు స్పాన్సరర్‌కు వచ్చాయని, ప్రభుత్వానికి కాదన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలైన వెంటనే కేసును కొట్టివేయాలని కోరడం సరికాదని, దీనికి ప్రత్యామ్నాయాలు ఉన్నాయన్నారు. పిటిషనర్ ముందస్తు బెయిలు పిటిషన్‌కు దాఖలు చేసుకోవచ్చన్నారు. దీనికి సంబంధించి పలు సుప్రీం కోర్టు తీర్పులను ప్రస్తావించారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ పిటిషన్‌పై సెక్షన్ 13(1)(ఎ) కింద కేసు పెట్టేందుకు కారణాల్లేవన్నారు. దీనిపై ఏజీ సమాధానమిస్తూ ఎంత దుర్వినియోగం జరిగింది, ప్రభుత్వానికి ఎంత నష్టం, ఎవరికి ఎంత ముట్టిందన్నది దర్యాప్తులో తేలాల్సి ఉందని వాదించారు. ఒక్క ఎఫ్ఐఆర్‌లోనే అన్ని అంశాలు ఉండవని, పిటిషనర్ ఆమోదంతో ఒప్పందానికి ముందే చెల్లింపులు జరిగాయని స్పష్టం చేశారు. అరెస్ట్ భయముంటే పిటిషనర్ ముందస్తు బెయిలుకు పిటిషన్ వేసుకోవచ్చని, క్వాష్ పిటిషన్‌లో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయొద్దని కోరారు. దీనిపై పిటిషనర్ తరఫు న్యాయవాది సమాధానమిస్తూ.. ఈ కేసులో ప్రాథమిక విచారణ చేసింది ప్రభుత్వమని, దర్యాప్తు అధికారి కాదని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు ఇటీవల తీర్పు ప్రకారం ఫిర్యాదు నమోదుకు ముందు ప్రాథమిక విచారణ జరపాల్సింది దర్యాప్తు అధికారి మాత్రమేనని గుర్తుచేశారు. కానీ.. ఈరేస్ కేసులో ప్రభుత్వమే ప్రాథమిక విచారణ జరిపించిందని, ప్రభుత్వమే ఫిర్యాదు చేసిందన్నారు. ఎఫ్ఐఆర్‌లో నేరానికి సంబంధించి సరైన కారణాలు లేనందున కొట్టివేయాలని కోర్టును కోరారు. విచారణ పూర్తయ్యేదాకా మొత్తం ప్రొసీడింగ్స్‌ను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి ఈనెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దంటూ పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. ఈలోపు కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించారు.

**కేవలం కక్ష సాధింపే: కేటీఆర్ తరఫు న్యాయవాది సీఏ సుందరం**

పిటిషనర్ తరఫు న్యాయవాది సీఎ సుందరం వాదనలు వినిపిస్తూ కేటీఆర్‌పై కేవలం రాజకీయ, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో కేసులు బనాయించారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌ను నిశితంగా పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఏసీబీ ఈనెల 18న ఫిర్యాదు చేయగా ఎలాంటి ప్రాథమిక విచారణ చేపట్టలేదని స్పష్టం చేశారు. పిటిషనర్ ఆర్థికపరమైన ఆరోపణలు లేవని, పైగా ఈగారేస్‌తో ప్రభుత్వానికి రూ.110 కోట్ల లాభం వచ్చిందన్నారు. ఈ రేస్ కోసం ప్రభుత్వం, ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం కుదిరిందని, దీనిలో 10వ సీజన్ తర్వాత ప్రమోటర్ వెళ్లిపోవడంతో ప్రభుత్వమే చెల్లింపులు జరిపి రేస్ నిర్వహణకు ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా కేసు నమోదు చేసిందన్నారు. ఈసీ నిబంధనలు అమలు చేయలేదన్న ఆరోపణపై 14 నెలల తరువాత కేసు నమోదు చేయడం లలితాకుమారి, చరణ్‌సింగ్ కేసుల్లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులకు విరుద్ధమన్నారు.

# భూకబ్జాదారుడు ఏకంగా నాలాను కబ్జా..ఇంటి నిర్మాణం

### కళ్ళుండి కబోదిలా వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు...?

### నాలాపై అక్రమ నిర్మాణాలు గతంలో కూల్చారు..ప్రస్తుతం నాన్చారు.. జిహెచ్ఎంసి అధికారులకు ఏ మేరకు డబ్బులు అందాయో....?

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూములు కనిపిస్తే గద్దలా వాలిపోయే ఈ భూకబ్జాదారుడు.. ఉప్పల్ సరస్వతి నగర్ కాలనీలో ఏకంగా నాలను ఆక్రమించుకొని ఇంటినిర్మాణం చేపట్టిన మరో సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కళ్ళుండి కబోదిలా వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు గతంలో ఈ ఇంటి నిర్మాణం కూల్చడం ఏంటి...? ప్రస్తుతం నాన్చడమేంటని..? జిహెచ్ఎంసి అధికారులకు ఏ మేరకు డబ్బులు ముట్టాయోనని ప్రజలు విమర్శిస్తున్నారు...ప్రభుత్వ భూమిలో ఓ నిరుపేద బిడ్డ 60 గజాలలో రేకుల షెడ్డు వేసుకుంటే వెంటనే జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేసి వారి కుటుంబాన్ని రోడ్డుపైన వేయడం వీరి నిత్యవృత్తి. కానీ అదే ప్రభుత్వ స్థలాల్లో టిఆర్ఎస్ రాజకీయ నాయకుడు వందల గజాలు అక్రమించుకుని ఇంటి నిర్మాణాలు చేపడితే తూతూ మంత్రంగా అధికారులు కూల్చివేయడం మరి..ఆ ఆక్రమణదారులు ఇంటి నిర్మాణ పాకాలు వేసి నిర్మాణం చేపట్టడం పరిపాటిగా మారింది. ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూములు ఆక్రమించి షెడ్ల నిర్మాణాలు చేపట్టి వ్యాపారులకు అద్దెలకిచ్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్న భూబకాసురుడు.. ఏకంగా నాలాను ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టిన సంఘటన ఉప్పల్ లోని సరస్వతి నగర్ కాలనీలో గత ఆరు నెలల కింద చోటుచేసుకుంది. ఈ విషయం కాలనీ వాసులకు తెలియడం.. ఆ నోట..ఈ నోట.. జిహెచ్ఎంసి అధికారులకు..కొంతమంది కాలనీ వాసులు ఫిర్యాదు చేయడంతో ఇటీవల గత రెండు నెలల కింద నాలాపై నిర్మాణం చేపట్టిన భూకబ్జాదారుడి అక్రమ నిర్మాణాలను ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులు నేలమట్టం చేశారు. మరో నెల తర్వాత ఈ భూకబ్జాదారుడు ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులకు ఏ మేరకు ముడుపులు అందించాడో కానీ అదే నాలాపై ఇంటి నిర్మాణం చేపట్టి కోటి రూపాయల ఆస్తిని కూడగట్టుకుని లేబర్ కు కిరాయికి ఇచ్చినట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. ప్రభుత్వ నాలాపై భూ కబ్జాదారుడు నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణానికి జిహెచ్ఎంసి కమిషనర్ అనుమతి ఇచ్చారా... లేక టిఆర్ఎస్ భూ కబ్జా నాయకుడు తన పలుకుబడితో ఇంటి నిర్మాణం చేపట్టారా అని ఆ కాలనీ ప్రజలు రుసరుస లాడుతున్నారు. ఏది ఏమైనా సరే జిహెచ్ఎంసి అధికారులు అప్పుడు





నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను గతంలో జిహెచ్ఎంసి అధికారులు తొలగించిన దృశ్యం



నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణాల ప్రస్తుత దృశ్యం

కూల్చడమేంది..? ఇప్పుడు నాన్చడమేందని..? జిహెచ్ఎంసి అధికారుల కళ్ళకు ఈ అక్రమ నిర్మాణం కనిపించడం లేదా అని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాపై ఇంటి నిర్మాణం చేపడితే విద్యుత్ అధికారులు మీటర్ ను ఎలా బిగిస్తారని, విద్యుత్ అధికారులకు ఏ మేర డబ్బులు ముట్టాయోనని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా సరే విద్యుత్ విజిలెన్స్, జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు చొరవ తీసుకుని నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, సరస్వతీ కాలనీవాసులు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

**నాలపై అక్రమ నిర్మాణలను తొలగించి వారిపై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఉప్పల్ కార్పొరేటర్ కు విన్నపం :-**

నాలాపై అక్రమ నిర్మాణం చేపట్టిన భూ కబ్జాదారుని అక్రమ నిర్మాలపై సంబంధిత ఉప్పల్ కార్పొరేటర్ దృష్టి సారించి వాటిని తొలగించి,అట్టి స్థలాన్ని ప్రభుత్వ, ప్రజా అవసరాలకు వినియోగించుకోవాలని కాలనీవాసులు కార్పొరేటర్ ను కోరారు.

**కోస మెరుపు:-** ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు.. ఈ భూకబ్జాదారుడు.. గద్దలా వాలిపోయి ఆ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం.. నాలాలు కనిపిస్తే సైతం..వాటిని వదలకుండా ఇంటి నిర్మాణం చేపట్టడం.. ఇది ఎంతవరకు సమంజసమోనని.. ఆయన మనస్తత్వానికి తెలవాలని ప్రజలు అంటున్నారు. నాలాను కబ్జా పెట్టి ఇంటి నిర్మాణం చేపట్టింది..ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ భూములు కబ్జా పెట్టింది.. ఈ భూ భకాసురుడేనని ప్రజలు అంటున్న మాటలివి.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్ డిసెంబర్ 20 (వాయిస్ టుడే): సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు మేలు చేకూరుస్తూ, వారికి వైద్యభారాన్ని తగ్గిస్తుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన ఏడుగురు మధుయాష్కీని సంప్రదించగా.స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. మన్సురాబాద్ కు చెందిన దోసపాటి అంజమ్మ (రూ.42,500/-), వనస్థలిపురానికి చెందిన పీవీవీ సత్యనారాయణ (60,000/-), బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ చెందిన పుష్పమ్మ (60,000/-) గడ్డం శ్రావణ్ (60,,000/-) లకు, హయత్ నగర్ కు చెందిన వెంకట సువర్ణ (60,000/-) హస్తినాపురం కు చెందిన స్వరూపారాణి ( 55,000/-) , అంబర్ పేటకు చెందిన (26,000/-) చెక్కులను: పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, బుడ్డ సత్యనారాయణ, కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, స్వర్ణ మాధవి, సామ మహేశ్వర్ రెడ్డి, ఉమేష్ గౌడ్ శ్రావణ్ రెడ్డి , దాము మహేందర్ యాదవ్, కోటగిరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్, కొండోజు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే స్పీకర్ కి క్షమాపణ చెప్పాలి

### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిని ఖండించిన ఓయూ విద్యార్థి జేఏసీ

సికింద్రాబాద్, డిసెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో భూ భారతి బిల్లు పై చర్చ సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు భూభారతి కాగితాలు చించి స్పీకర్ పై విసిరి వేయడాన్ని ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు శుక్రవారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నోముల శేషు, అధికార ప్రతినిధి కొమ్మనబోయిన సైదులు యాదవ్, టీడీఎస్ఎఫ్ అధ్యక్షులు విజయ్ నాయక్ లు మాట్లాడుతూ ఒక దళిత స్పీకర్ పై కాగితాలు విసిరి వేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ రెడ్డి నీ అగ్రకుల దురహంకార చర్యలు మానుకోవాలని స్పీకర్కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని లేనియెడల తెలంగాణ సమాజం నిన్ను తరిమి కొడుతుందని హెచ్చరించారు. భూ భారతి తీసుకొని రావడం వలన బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసినటువంటి ప్రభుత్వ భూములు వెలుగులోకి వస్తాయని, ఆ నాయకుల అవినీతి అక్రమా లన్నీ బయట పడతాయన్న ఆలోచనతో భూ భారతి కాగితాలను చించి దుర్మార్గమైన చర్యలకు పాల్పడ్డారనీ, వీరని తక్షణమే సస్పెండ్ చేసి వీరి శాసనసభ సభ్యత్వాలను రద్దు చేయాలని ఓయూ జేఏసీ తరుపున గవర్నర్ ని కలిసి వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఓయూ జేఏసీ నాయకులు వెంకట్, భగత్ సింగ్, వెంబటి అఖిల్, తరుణ్, శంకర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు అన్ని విధాల సహాయ సహకారము అందిస్తాం

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, డిసెంబర్ 20(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో బాలానగర్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి , నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు మరియు అధ్యక్షురాలు మరియు డివిజన్ అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షురాలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలించి పార్టీ వ్యవహారాతో ప్రతి బూత్ నుండి పోలింగ్ సభ్యులను తీసుకోనున్నారు. అదే విధంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం ఇచ్చే సహాయ సహకారాలను అందచేయడానికి సిఫారసు చేయనున్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి సమావేశ ఎంట్రీ పాసులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, పాస్టర్స్, మరియు క్రైస్తవ సోదరులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తాగునీటి పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, డిసెంబర్ 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లో గౌతమ్ స్కూల్ దగ్గర వాటర్ వర్క్స్ పైప్ లైన్స్ రూ.35 లక్షలతో పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీను, జిల్లా గోపాల్, తుకారాం, విష్ణు, తిరుపతి వాటర్ జీఎం మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిపో మేనేజర్ ను కలిసిన కార్పొరేటర్ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతాపూర్ నుండి వెళ్లవలసిన టిఎస్ఆర్టిసి బస్సు సౌకర్యంలో భాగంగా ఆర్టీసీ కాలనీకి వచ్చే 115, బస్సులు ఇంతకుముందు నడపడం జరిగింది.ఇటీవల అనివార్య కారణాలవల్ల బస్సును నిలుపుదల చేశారు దీంతో ప్రజలకు అనేక ఇబ్బందులు జరిగాయి. ఈ యొక్క అసౌకర్యానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న సందర్భంగా కార్పొరేటర్, ఉప్పల్ డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేసి వీలైనంత త్వరగా బస్సులు నడపవలసిందిగా ఆమె కోరారు.

# ఉప్పల్ భగాయత్ లో టిఆర్ఎస్ భూ బకాసురుడి కబ్జాలు.... నేలమట్టం చేసిన జిహెచ్ఎంసి అధికారులు

**భూబకాసూరుని అక్రమాల వాస్తవాలను కథనాల రూపేనా దినపత్రికల్లో ప్రచురించిన ఏకైక దినపత్రిక "వాయిస్ టుడే" స్పందించిన అధికారులు అక్రమాలను కూల్చివేసిన వైనం.**

**ప్రభుత్వ భూములు ఆక్రమించి అద్దెకిచ్చిన భూభాకాసురులపై క్రిమినల్ కేసులు పెడతారా.. ఉత్తుత్తా కూల్చివేతలేనా.. అంటున్న ప్రజలు**

**కిరాయి పేరుతో అక్రమంగా వసూళ్లు చేస్తున్న లక్షల రూపాయలకు చెక్ పడ్డట్టేనా..?**

**భూబకాసూరుడిపై క్రిమినల్ కేసులకు అధికారుల ప్రయత్నం నిజమేనా...?**

**ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఫిర్యాదుతో కదిలిన జిహెచ్ఎంసి యంత్రాంగం**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భగాయత్ లో భూ బకాసురుడిపై అధికారులు కన్నెర చేశారు. కొన్ని సంవత్సరాలుగా భగాయత్ లోని హెచ్ఎండిఏ కు సంబంధించిన ఖాళీ స్థలాలను ఆక్రమించి,మడిగలను నిర్మిస్తూ మార్బుల్ షాపులకు అద్దెలకు ఇస్తూ సొమ్ము కాజేసుకుంటున్న విషయం విధితమే. భగాయత్ భూ బకాసురుడి భూకబ్జాలపై ఇటీవల ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి వరుసగా ఫిర్యాదులు చేయడంతో జిహెచ్ఎంసి అధికారులు స్పందించి శుక్రవారం అక్రమాలను కూల్చివేశారు. భూ బకాసురుడికి సంబంధించిన భూకబ్జాలపై అధికారులు చర్యలకు పూనుకొని రెండు మూడు ప్రొక్లైనర్ల సహాయంతో, కబ్జాలను ఒక్కొక్క దాన్ని గుర్తిస్తూ వాటిల్లో ఉన్న నిర్మాణాలను తొలగించే పనులను చేపట్టారు. భూబకాసురుడి భూకబ్జాలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ప్రతి నెల వసూళ్లు చేస్తున్న లక్షల రూపాయల ఆదాయానికి అధికారులు గండి కొట్టారు. ఇదే కాకుండా హెచ్ఎండిఏలో ఖాళీ స్థలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై కూడా అధికారులు సీరియస్ గా ఉన్నారు. భగాయత్ లో మరో భూ భూబకాసురుడు రాకుండా ఉండేందుకు క్రిమినల్ కేసులను కూడా బనాయించేందుకు ఇప్పటికే అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఎంతటి వారైనా ప్రభుత్వములను ఆక్రమిస్తే వారికి కఠిన చర్యలు తప్పవని ఉప్పల్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసి సొమ్ము కాచేసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని,ప్రభుత్వ భూములను కాపాడే ప్రక్రియలో కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా పనిచేస్తుందని ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# పురాతన కట్టడాలను కూల్చినా... చర్యలకు బెదురుతున్న జిహెచ్ఎంసి అధికారులు

## కాంగ్రెస్‌తోనే నిరుద్యోగులకు భవిష్యత్తు

### ఓయూలో నేటి సభను జయప్రదం చేయండి

### టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

సికింద్రాబాద్ డిసెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): పదేళ్లు కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన నిరుద్యోగులను, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి రాగానే అక్కున చేర్చుకొని 54 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని, కాంగ్రెస్ తోనే నిరుద్యోగులకు భవిష్యత్తు అని, నేడు ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద జరగనున్న కాంగ్రెస్ ప్రజాపాలన కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజాపాలన కృతజ్ఞత సభను టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు సభకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం రోజు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దాయకర్ మాట్లాడుతూ సభకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేటి సభకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇతర రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 54 వేల ఉద్యోగాలు భర్తీ చేసి విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిందని తెలిపారు.



## జవహర్ నగర్‌లో యేసు అగ్ని జ్వాల మినిస్ట్రీస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, డిసెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రిస్మస్ వేడుకల్లో భాగంగా గబ్బిలాలపేట, జవహర్ నగర్ లో యేసు అగ్ని జ్వాల మినిస్ట్రీస్ కార్యక్రమాన్ని పాస్టర్ బర్నబాస్ సిస్టర్ సరితా ఆధ్వర్యంలో వేడుకల్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్ పాల్గొని మాట్లాడారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ రిలీజ్ చేయడం తో పాటు క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లా పద్మారావు ముదిరాజ్, డి ఎస్ ఎస్ జవహర్ నగర్ ప్రెసిడెంట్ అందే నరేందర్, ఎన్ ఎఫ్ వి కాలనీ కమిటీ ప్రెసిడెంట్ నాగేష్, జనరల్ సెక్రెట్రీ మామిడిపల్లి పరమేష్ చారి, ఏ. నాగరాజు, ఈఎస్ జాన్ లతో పాటు 300 భక్తులు వేడుకల్లో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.




## సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ తరగతులు

### ప్రారంభించిన ఏరియా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు జి. మధుర వాణి షాలెం రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 20: శుక్రవారం న కొత్తగూడెం, ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్ ధన్బాద్ సేవా సభ్యులతో ఉచిత వృత్తి శిక్షణ తరగతులను( టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్) కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ అధ్యక్షురాలు జి. మధుర వాణి షాలెం రాజు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడరు సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చాలన్నారు వారు ఈ శిక్షణ తరగతులకు శ్రద్ధగా హాజరై నేర్చుకోవాలని ఇతరులకు నేర్పించాలన్నారు. నూతన వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించాలని సంబందిత అధికారులకు తెలియజేశారు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని శిక్షణను పొంది ఆర్థిక లబ్ధిని పొందవలసిందిగా సేవా సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణిషాలెం రాజుతో పాటు పద్మజా కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, సీనియర్ పిఓ. ఎం.మురళి, సింగరేణి సేవా కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, సింగరేణి సేవా సెక్రటరీ వై.అనిత, శిక్షణ తరగతులు ఇచ్చు ఫ్యాకల్టీ ఇతర సేవ సభ్యులు పాల్గొన్నారు.

## సేవలు విస్తృతం

నల్గొండ : ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పేదల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు విస్తృతం చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ప్రారంభించి ఆయన రక్తదానం చేశారు. పేదలందరిలో తన కొడుకుని చూసుకుంటున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తదుపరి మైదానంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, పుర వైస్ ఛైర్మన్ రమేష్‌గౌడ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి, నాయకులు లక్ష్మయ్య పాల్గొన్నారు.



### హెరిటేజ్ కట్టడాలని కాపాడాల్సిన అధికారులే చోద్యం చూస్తున్న వైనం


### లంచాలకు అలవాటు పడి చర్యలకు వెనకాడుతున్న అధికారులు...!

సికింద్రాబాద్ డిసెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): చారిత్రకమైన కట్టడాలు దేవాలయాలు, కోటలు, బురుజులు, హెరిటేజ్ బిల్డింగ్ లాంటివి చిరస్థాయిలో నిలిచే లా ప్రభుత్వాలు పురాతన సంపదలను కాపాడుతుంటే, హైదరాబాద్ మహానగరంలో మాత్రం జిహెచ్ఎంసి, పురావస్తు శాఖా, రెవెన్యూ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. కొంతమంది వారి స్వలాభం కోసం పురాతన కట్టడాల అవశేషాలు లేకుండా చేస్తున్నా మాకెందుకులే అని నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారు మన సికింద్రాబాద్ జిహెచ్ఎంసి, రెవెన్యూ, పురావస్తు శాఖ అధికారులు. అధికారుల దృష్టి కి వచ్చినా, పత్రికల్లో పలుమార్లు కథనాలు ప్రచురితమైనా అధికారులు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం.

ప్రజా సేవ చేయడానికి, ప్రభుత్వ ఆస్తులను, పబ్లిక్ ప్రాపర్టీని కాపాడడానికి అధికారులను ప్రభుత్వాలు నియమిస్తే, అధికారులు మాత్రం పబ్లిక్ ప్రాపర్టీ నీ ప్రైవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం కొల్లగొడుతుంటే అధికారులు చర్యలు తీసుకోవడానికి భయపడి పోతూ, చర్యలకు వెనుకడుగు వేస్తున్నారా లేక కాసులకు కక్కుర్తి పడి జేబులు నింపుకోవడానికి అలవాటు పడుతూ.. పురాతన కట్టడాలను కూల్చుతున్న ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవట్లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుండి అధికారులకి ప్రజాసేవకు ప్రతిఫలంగా ఖజానా నుంచి నెలవారి పైకం అందుతున్నా వారి కి ఆ పైకం (జీతం) సరిపోక అక్రమ నిర్మాణదారుల నుండి కొంత మొత్తం తీసుకుని వారిపై చర్యల కు వెనుకడుగు వేస్తున్నారని ప్రజలు నుండి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సికింద్రాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని తార్నాక డివిజన్ లాలాపేట్ లో ఇటీవల అనేక అక్రమ కట్టడాలు వెలిశాయి. అందులోనూ ప్రధాన రహదారికి అనుకొని ఉన్న పురాతన కట్టడం బురుజు గోడ బిల్డింగ్ కి రహదారికి మధ్యలో అడ్డుగా ఉందని ఆ కట్టడాన్ని కూల్చి రెండు అక్రమ నిర్మాణాలు జరిగినా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు. ఇలాంటి అధికారుల వల్లే దేశ సంపద విచ్ఛిన్నం అవడానికి, అంతరించి పోవడానికి కారకులు అవుతున్నారు.

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణాలకి పర్మిషన్ ఇచ్చి నిర్మాణాలు జరుగుతున్న సమయంలో తనిఖీలు నిర్వహించి అక్రమ కట్టడాలపై ఆదిలోనే చర్యలకు పూనుకోవాలి, అలాంటిది అక్రమ కట్టడంతో పాటు పురాతన కట్టడాలని కూల్చినా మేము జవాబు దారీలం కాదు, మాకు ఎలాంటి సంబంధం లేదనుకొని అధికారులు బాధ్యతల్ని విస్మరిస్తూ నిర్మాణదారులపై చర్యలే తీసుకోవట్లేదు. కొన్ని సందర్భాల్లో అక్రమ నిర్మాణాలకి నోటీసులు ఇస్తున్నారు. కానీ పురాతన కట్టడాలని కూల్చి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులని మేమేమి చేయలేము మాకేమి చేతకాదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అధికారులు. లాలాపేట్ లో పురాతన కట్టడాలను కూల్చి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అనేకమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైన అధికారుల దృష్టికి వెళ్లినా ఇంతవరకు అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర నుండి మేల్కొని పురాతన కట్టడాలను కూల్చిన నిర్మాణదారులపై చర్యలు తీసుకొని తమ ఉద్యోగ ధర్మాన్ని నిజాయితీగా నిర్వహించి బాధ్యతగల అధికారులుగా నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.






వాయిస్ టుడే
10 Dec 2024 - Page 8

తనిఖీలు మరచిన జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ అధికారులు?

అధికారుల అలసత్వంతో అక్రమ కట్టడాలకు పాల్పడుతున్న యాజమాన్యాలు.

కనుమరుగవుతున్న పురాతన కట్టడాలు

సికింద్రాబాద్, డిసెంబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): పర్మిషన్ లు ఇస్తాం, తనిఖీలు నిర్వహించం అనే చందంగా వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు, అలసత్వం తో..నిర్మాణ దారులు ఇష్టం వచ్చిన రీతిలో పురాతన కట్టడాలు (బురుజు గోడలు) సైతం కూల్చి. అక్రమ నిర్మాణాలు జరుపుకుంటున్నారు. అధికారుల అలసత్వం వారు వ్యవహరించే తీరుతో కాపాడుకోవాల్సిన పురాతన కట్టడాలు సైతం కనుమరుగు కావడానికి కారకులు అవుతున్నారు. నిబంధనలు అతిక్రమించి బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతుంటే ప్రాథమిక స్థాయిలోనే అడ్డుకోవాల్సిన అధికారులు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, ఉన్నత అధికారులు చైన్ మెన్ లు నిర్మాణ స్థలాల వద్దకి తనిఖీల కు వెళ్లడమే మానేశారని.

## బంగారం పేరుతో రూ.7లక్షలు టోకరా

సిరికొండ: మాయమాటలతో తక్కువ ధరకే బంగారం అని నమ్మించి.. రూ.7 లక్షలు టోకరా వేశాడు దుండగుడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. సిరికొండ మండలం పోత్నూర్ గ్రామానికి చెందిన యువకుడు మహేష్‌కు కొన్ని రోజుల కిందట ఒక అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. 'నా పేరు రమేష్... కేరళలోని మైసూర్‌లో పొక్లెయిన్ డ్రైవర్‌గా పని చేస్తున్నా. తవ్వకాల్లో నాకు కుండలో బంగారు నాణేలు దొరికాయి. దీన్ని తక్కువ ధరకే విక్రయిస్తా' అని నమ్మించాడు. అది నిజమైన బంగారమో కాదో తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లికి రమ్మన్నాడు. అది నమ్మిన మహేష్ ఈ నెల 3న అక్కడకు వెళ్లాడు. ఒక గ్రాము బంగారాన్ని దుకాణంలో పరీక్షించగా నిజమైన బంగారంగా తేలింది. మిగతా బంగారాన్ని రూ.9 లక్షలకు అమ్ముతానని దుండగుడు చెప్పగా మహేష్ రూ. రూ.7 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బంగారం తీసుకునేందుకు ఈ నెల 9న బెంగళూరు దగ్గర సిద్ధలాపూర్ జిల్లా పుమా మార్కెట్ రావాలని చెప్పడంతో మహేష్ తన మేనల్లుడిని తీసుకుని వెళ్లాడు. రూ.7 లక్షలు చెల్లించి బంగారం తెచ్చుకున్నాడు. పరీక్షించగా నకిలీదని తేలింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు శుక్రవారం పోలీసులను ఆశ్రయించాడు.కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.



## హైదరాబాద్ ఖ్యాతి చాటేందుకు ఈ-రేసు నిర్వహణ

ఖలీల్‌వాడి: తెలంగాణను కాలుష్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది.. హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచేందుకు భారాస సర్కారు ఫార్ములా ఈ రేసు తీసుకొచ్చిందని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని భారాస కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏటా జరగాల్సిన రేసును కాంగ్రెస్‌సర్కారు అనవసరంగా రద్దు చేసిందని, ఇందులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడం సరికాదన్నారు. ఒప్పంద పత్రాలున్నా సీఎం రేవంత్‌రెడ్డి ఏదో ఒక రకంగా కేటీఆర్‌ను జైలులో పెట్టాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దురాలోచనతో కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టి జైలుకు పంపాలని చూస్తే ప్రజలు ఊరుకోరని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానానికి నమ్మకం పోయిందన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, పార్టీ నగర అధ్యక్షుడు సిర్పరాజు, నుడా మాజీ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

## అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు



మిర్యాలగూడ: డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్లిన ఘటన శుక్రవారం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఏపీలోని ప్రకాశం జిల్లా కందుకూరు నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు 33 మంది ప్రయాణికులతో గురువారం రాత్రి 9 గంటలకు బయలుదేరింది. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు సమీపంలోకి రాగానే శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2.30గంటల సమీపంలో రోడ్డు పక్కకు దూసుకెళ్లి గుంతల్లోని రాళ్లను ఢీకొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో 10 మందికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రెండో పట్టణ సీఐ నాగార్జున, ఒకటో పట్టణ ఎస్సై సుధీర్‌కుమార్ గాయపడిన ప్రయాణికులను పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ప్రకాశం జిల్లాకు చెందిన చిన్నారి షాహిరాకు తల, చేయికి, మాధవరావు తలకు గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా..మిగిలిన వారు ప్రాథమిక చికిత్స అనంతరం తమ గమ్యస్థానాలకు వెళ్లి పోయారు. కాగా ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పారిపోయినట్లు ప్రయాణికులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జున తెలిపారు.

## పోలీసుల అదుపులో బైక్ దొంగలు

కొండమల్లేపల్లి: తరచూ ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు యువకులను కొండమల్లేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో డీఎస్పీ గిరిబాబు వివరాలు వెల్లడించారు. చింతపల్లి మండలానికి చెందిన భక్తోజు శివ, గౌతమ్, వరికుప్పల అశోక్, సురకారపు శివ అనే నలుగురు యువకులు జల్సాలకు అలవాటు పడి ముఠాగా ఏర్పడ్డారు. తరచూ ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్నారు. ఇటీవల డివిజనల్‌లో బైక్ దొంగల బెడద తీవ్రం కావడంతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశానుసారం వారిని పట్టుకునేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కొండమల్లేపల్లి పట్టణంలో తనిఖీ చేస్తున్న క్రమంలో ఈ ముఠా పట్టుబడినట్లు పేర్కొన్నారు. వారిని విచారించగా కొండమల్లేపల్లి, దేవరకొండ, చింతపల్లి, మాడుగుల, యాచారం మండలాల్లో 17 బైకులను దొంగిలించినట్లు ఒప్పుకొన్నారని, వారి నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన 17 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు, వారిని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. వీరిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ ధనుంజయ, కొండమల్లేపల్లి, గుడిపల్లి ఎస్సైలు రాంమూర్తి, నర్సింహులతోపాటు ఐడీ పార్టీ సిబ్బంది హేమునాయక్, భాస్కర్, వెంకటేశ్, శేఖర్‌రెడ్డి, హెచ్‌జీలు లక్ష్మయ్య, రమేష్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఉద్యోగుల క్రమబద్దీకరణ హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి



కరీంనగర్ డిసెంబర్ 20(వాయిస్ టుడే)కరీంనగర్లో ఉద్యోగుల నిరవధిక సమ్మె కు మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లిరఘునాథ్ సంఘీభావం.. ప్రభుత్వ వైఖరిపై మండిపాటు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల క్రమబద్ధీకరణ ను వెంటనే చేపట్టాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు శుక్రవారం రోజున రఘునాథ్ సంఘీభావం ప్రకటించి, సమ్మె దీక్ష శిబిరంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హెూదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదన్నారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తా ళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ డిఏలను విడుదల చేసి పీఆర్సి అమలు చేయాలి

### డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 20( వాయిస్ టుడే): కరీంనగర్ లోని డిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, గత పీఆర్సీలో రెండు సంవత్సరాలు ఉద్యోగులకు నష్టం జరిగిందని, ఈ పీఆర్సీ గడువు 2023 జులైతోనే ముగిసింది, ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని కాబట్టి పిఆర్సీ కమిటి తన రిపోర్ట్ వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే 317 జీవో అమలు ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకు పంపించి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల విద్యార్థులకు అందించే మెనూ ప్రకారం మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని, స్నాక్స్ అందజేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ ప్రభుత్వం గత 17-18 సంవత్సరాల నుండి సర్వ శిక్ష ఉద్యోగులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటోందని ఇది అన్యాయమని అన్నారు . ప్రభుత్వం డిఇఓ కార్యాలయాలలో ఏళ్ల నుండి పనిచేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను , ఎంఆర్సీలోని ఏంఐఎస్ కోఆర్డినేటర్లను సిఆర్పీలను, కెజిబివి పాఠశాలల్లోని సిఆర్టీలను, ఉన్నత పాఠశాలల్లోని పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ (పిటిఐ)లను రెగ్యులరైజ్ చేయాలని, సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను మరియు నూతనంగా నియామకమైన ఉపాధ్యాయుల సప్లిమెంటరీ వేతనాల బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కానుగంటి రాజమౌళి, జిల్లా కార్యదర్శులు ఏబూషి శ్రీనివాస్, దామోదర్, ఆడిట్ కమిటీ సభ్యులు సంపత్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మందారపు సదానందం పాల్గొన్నారు.

## యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చోద్యం చూస్తున్న అధికారులు

కరీంనగర్, డిసెంబర్ 20( వాయిస్ టుడే): కరీంనగర్ తలమానికంలా ఉన్న మనేరు నది నుండి నిత్యం పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు దర్జాగా తరలిస్తున్నా, రోజంతా నది నుండి ఇసుక తవ్వకాలు జరుగుతున్నా కూడా కనీసం రెవెన్యు అధికారులు పట్టించుకోక పోవడం విస్మయం కలిగిస్తుంది. కరీంనగర్ పట్టణానికి తలమానికంగా చేపట్టిన కేబుల్ బ్రిడ్జి వద్ద రివర్ ఫ్రంట్ పనులు నత్తనడకన సాగడంతో ఇసుక మాఫియా ఆగడాలు ఎక్కువ అయ్యాయి. వెంటనే అధికారులు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేసి మానేరు సుందరీకరణ వల్ల పట్టణ ప్రజలకు ఆహ్లాదం మరియు ఇసుక మాఫియా పనులకు అడ్డుకట్ట పడుతుంది అని ప్రజలు కోరుతున్నారు.



## సంక్షేమ హాస్టళ్లలో సిబ్బందిని పెంచి మెనూ అమలుపరుచాలి

కరీంనగర్ డిసెంబర్ 20(వాయిస్ టుడే)రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో సిబ్బందిని పెంచి కొత్త మెనూ అమలుపరచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ లో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో వీరు మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాల్లో మరియు సంక్షేమ హాస్టళ్ళలో మెనూ కొత్తగా ఆర్భాటంగా ప్రకటించారు దీనిని బీసీ సంక్షేమ సంఘం తరుపున స్వాగతిస్తూ హర్షం ప్రకటించారు. గురుకులాల్లో సరిపడ సిబ్బంది ఉన్నది కానీ సంక్షేమ హాస్టళ్ళలో సరిపడ సిబ్బంది లేదని తెలిపారు.తక్కువ సిబ్బంది తో సంక్షేమ హాస్టళ్ళలో కొత్త మెనూ ఎలా అమలుపరుస్తారని అన్నారు. ప్రస్తుతం హాస్టళ్ళలో వంట సిబంది ఇద్దరు మాత్రమే ఉన్నారని వీరిలో ఎవరైనా సెలవులో ఆ హాస్టల్ లో వంట పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని అన్నారు. ముందుగా సంక్షేమ హాస్టళ్ళలో కనీసం నలుగురు సిబ్బంది ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అన్ని సంక్షేమ హాస్టళ్లలో బెడ్స్ తోపాటు రగ్గులు ఇవ్వాలని, చలి కాలంలో వేడి నీరు ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్ వెంకటేష్ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..



## ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

### బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్

కరీంనగర్ డిసెంబర్ 20(వాయిస్ టుడే)నగరంలోని 37వ డివిజన్లో మీకోసం కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాగర శాఖ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ... నిన్న అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కు మధ్య జరిగిన చర్చ నేపథ్యంలో ... కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అసెంబ్లీలో జరిగిన చర్చను రాజకీయం చేస్తూ.. మంత్రి దగ్గర మెప్పు పొందాలని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ దిష్టిబొమ్మను దహనం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు... ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడాన్నిబట్టి చూస్తే.. కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉన్నారా... ప్రతిపక్షంలో ఉన్నారా... అనే అనుమానం ప్రజలకు తలెతుందని అన్నారు. కరీంనగర్ శాసనసభ్యులు ఓటమెరుగని నాయకుడని కౌన్సిలర్ గా, కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా, ప్రజల మన్నలను పొందాడని.. వారన్నారు.

అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బీసీ గురుకుల పాఠశాలలకు ఎన్నో సేవలు చేశారని, అదేవిధంగా కరీంనగర్ నియోజకవర్గానికి ఎన్నో కోట్ల రూపాయలు తెచ్చి కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుంభకోణాలు అవినీతి బయట పెట్టినందుకే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఈ రేస్ కేసు కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యకు పాల్పడుతుందని, వారిపై నమోదు చేసిన కేసే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని, దాని నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రజల పక్షన పోరాడుతున్నటువంటి బి ఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు ధోరణితో కేసులు పెడుతున్నారని అన్నారు. కేటీఆర్ పై నమోదు చేసిన కేసు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు ఈ కార్యక్రమంలో నగర పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ శాఖ కార్యదర్శి వాజిద్, యూత్ సెక్రటరీ సాయి, కరీంనగర్ నియోజకవర్గం యూత్ సెక్రటరీ గంగాధర చందు, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరే రవి, జల్లోజి శ్రీనివాస్ నాయకులు సత్తినేని శ్రీనివాస్, ఒడ్నాల రాజు కిరణ్ పాల్గొన్నారు.



## వింధ్యావ్యాలీ విద్యార్థుల విజ్ఞాన యాత్ర

కరీంనగర్ డిసెంబర్ 20(వాయిస్ టుడే)జిల్లా కేంద్రంలోని వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్రకు వెళ్లారు. పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని విద్యార్థులు సమీపంలోని ఆరెపల్లి లో కుండలు చేసే కుమ్మరి వాళ్ళ వద్దకు వెళ్లి కుండల తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠ్యాంశంలో భాగమైన మట్టి వస్తువుల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కుమ్మరి వాళ్ళ వద్దకు వెళ్లి వారి నిజ జీవితం, కుండలు చేసే పద్ధతి వారు మట్టితో చేసే వివిధ వస్తువుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మట్టి సారే చక్రంపై మట్టిని వుంచి కుమ్మరి వాళ్ళు చెప్పిన విధంగా కుండలు, ప్రతిమలు, అంచులు చేసి చాలా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆర్.లక్ష్మీ ప్రకాష్ రావు, వైస్ చైర్మన్ ఆర్.పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి.ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుంది

### సుడా పరిధిలో ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి చేయడమే లక్ష్యం

కరీంనగర్, డిసెంబర్ 20( వాయిస్ టుడే): ప్రజా అవసరాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజా పాలనలో అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి హావేలి మున్సిపల్ పరిధిలోని పన్నెండవ వార్డులో శుక్రవారం సుడాకు సంబంధించి ఇరవై లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఒకటవ వార్డు ఆరవ వార్డులలో హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి నిలిచిపోయిందని కొంత మంది మాట్లాడుతున్నారని ఉనికి కోసం వాళ్ళు మాట్లాడుతున్న దాన్ని మేము అభివృద్ధి సంక్షేమంతోనే జవాబు చెబుతామని అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.సుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇతర నిధులతో కూడా అభివృద్ధి చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుడా పరిధిలో ప్రణాళికా బద్ధమైన అభివృధికి కృషి చేస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ల శ్రీనివాస్,కొరివి అరుణ్ కుమార్,బాణోతు శ్రవణ్ నాయక్‌బీకొత్తపల్లి టౌన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గౌడ్,కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, వాసాల రమేష్, రాచకొండ ప్రభాకర్,ఏర్రం కనుకా రెడ్డి, దుబ్బాస్ కుమార్, జేరిపోతుల వాసు, యాస్వాద రాజ్ కుమార్, వేముల కవిత, గున్నాల విజయ,బూస స్వాతి, హైమావతి, బూస వీరేశం పాల్గొన్నారు.



# 48 మంది గురుకుల హాస్టల్స్ విద్యార్థుల మరణాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించి రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా క్షమాపణ చెప్పాలి

### మరణించిన కుటుంబాలకు 50 లక్షలు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి



కరీంనగర్ డిసెంబర్ 20( వాయిస్ టుడే): విద్యార్థులు ప్రాణాలకు తెగించి కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రక్షణ కరువు అయింది అని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటే హాస్టల్స్ గురుకుల విద్యార్థుల పిట్టల్లా రాలిపోవడమేనా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మెట్టుపల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో 4 నెలల్లో 8 మంది విద్యార్థులు పాము కాటుకు గురవుతే ఇద్దరు మరణించారు అని, ఉప ముఖ్యమంత్రి వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన సమస్య పరిష్కారం కాకపోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంత ఉందో తెలుస్తుంది అని దుయ్యబట్టారు. గురుకులాల్లో విద్యార్థుల మరణాలు అన్ని కూడా ప్రభుత్వ హత్యలే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హై కోర్టు సిట్టింగ్ జడ్జితో గురుకుల సమస్యలపైన విచారణ చేయలి అని డిమాండు చేశారు.జైలు భోజనం కన్నా అద్వాహ్నంగా హాస్టల్స్ విద్యార్థులు పురుగులు పట్టిన అన్నం తింటున్నారు. గురుకులల్లో విద్యార్థులు ఒకే గదిలో చదువుకుని అదే గదిలో పడుకునే దుస్థితి నెలకొంది. శిథిలావస్థలో ఉన్న ఎస్సి,ఎస్టి,బీసీ,మైనారిటీ గురుకుల రెసిడెన్సీ హాస్టల్లో నూతన భవనాలు ఏర్పాటు చేయాలి. స్విపర్స్ లేక విద్యార్థులు స్విపర్స్ గా పని చేస్తున్నారు. మరుగుదొడ్లు శుభ్రం శుభ్రం లేక రోగాల బారిన పడుతున్నారు. ప్రతి రోజు ఏదో ఒక జిల్లాలో ఆహారం బాగా లేక విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు అంటే సమస్యలు ఎంత తీవ్రతరం ఉందో అర్థం అవుతుంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యార్థుల సమస్యలను తీర్చాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ పూసల విష్ణు, టౌన్ సెక్రటరీ బామాండ్ల నందు, శ్రీవర్ధన్, యోగేష్, వంశీ పాల్గొన్నారు.



## హెూం మంత్రి రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం, డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ) దేశానికి హెూం మంత్రి గా వున్న వ్యక్తి ఎటువంటి సిగ్గు శరం లేకుండా దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను పరువు తీయడమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. శుక్రవారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సరితా క్లీనిక్ సెంటర్ లో దగ్ధం చేశారు . ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా.. అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా వున్నాయి అని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు అని విమర్శించారు మోడీ కూడా అమిత్ షా ను సమర్థించడం తీవ్ర అన్యాయం అని ఆరోపించారు. అమిత్ షా కు కేంద్ర హెూంశాఖ మంత్రి గా వుండే హక్కు లేదు అని వెంటనే రాజీనామా చేయాలని అని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరుకు ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, టి నాగరాజు పాల్గొన్నారు.



## ప్రమాదల నుంచి ప్రజల ప్రాణలను రక్షించండి

ఖమ్మం, డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ): నిత్యం కొత్త బస్టాండ్ వద్ద జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని అనేక మంది అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్నారని వెంటనే కొత్త బస్టాండ్ వద్ద నుండి బ్రిడ్జ్ వరకు సిగ్నల్స్ ని ఏర్పాటు చేయాలనీ కానిస్టేబుల్స్ ని పెట్టాలని ట్రాఫిక్ ని నియంత్రించాలని స్పీడ్ బ్రేక్ లను నిర్మించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం అన్నారు. ఈరోజు కొత్త బస్టాండ్ నుండి బ్రిడ్జ్ వరకు సందర్శించరని నిన్న జరిగిన ప్రమాదం నిత్యం జరిగే ప్రమాదలను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ ప్రక్కన అనుకోనిఉన్న సిపిఐ కార్యాలయం నిత్యం ప్రజలు రాకపోకలు వుంటాయని నూతనంగా షాపింగ్ మాల్స్ షోరూం లు కూడా బైపాస్ రోడ్డుకి వచ్చినాయి అని ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సలాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, నూనె శేశిధర్, జ్వల నర్సింహారావు,%ంఎ% చానా, భూక్యా రవీందర్, ఎండీ రెహమాన్, రమణ, తదితరులు పాల్గున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### 54మందికి రూ.13.81 లక్షల మేరకు లబ్ధి



ఖమ్మం, డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ) ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంప్ ఆఫీసులో 54 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. తద్వారా మొత్తం రూ. 13లక్షల 81,500 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తోందని, ఆపత్కాలంలో అండగా నిలుస్తోందని అన్నారు. ఆరోగ్య భరోసానందిస్తూ.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.. సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూస్తోందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు.. మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్, కూసుమంచి మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు కోసూరి శ్రీను, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, కన్నెబోయిన సీతారాములు, రాయల పుల్లయ్య, మోషే, ఎయిర్టెల్ నరసింహారావు, కాంపాటి రమేష్, బోడ శ్రావణ్, సురేష్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అందరం కలిసి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ): పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా జరుపుతున్నందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. పాఠశాలల్లో పిల్లల కోసం పనిచేయడంలో వచ్చే సంతృప్తి దేనిలో రాదని కలెక్టర్ తెలిపారు.

పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పాఠశాలలో ఉన్న ఖాళీలను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తుందని, పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులకు ధీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరెంట్, టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు కలిసి హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ టీచర్లను తల్లి దండ్రులు ప్రశ్నించాలని, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. 15 సంవత్సరాల తర్వాత విద్యార్థులు పెద్ద స్థాయికి చేరుకొని నేలకొండపల్లి పాఠశాలను గుర్తుంచుకునేలా మనం పని చేయాలని అన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

### సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్



ఖమ్మం ,డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ): ఖమ్మం నగర కేంద్రంలోని నూతన కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు 10 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతును తెలియజేసింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ లో మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పేస్కేల్ ఇవ్వాలని కోరుతూ ఉద్యోగులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్నారు వారికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. గత 18 సంవత్సరాలుగా 19600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులైజ్ చేయకపోవడం కాంగ్రెస్ మేనిఫెస్టోలో వారిని రెగ్యులైజ్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు 18 ఏళ్లుగా వారు తక్కువ జీతాలకు పని చేస్తున్నారు కాబట్టి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని అన్నారు. జిల్లాస్థాయిలో ఏపీవో సిస్టం అనలిస్టు టెక్నికల్ పర్సనల్ ఆపరేటర్లు డి ఎం ఎం టి మెసెంజర్లు అదేవిధంగా మండల స్థాయిలో ఎమ్మెల్యే కోఆర్డినేటర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్పీలుగా పాఠశాల స్థాయిలో ఎన్నో ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అదేవిధంగా ప్రభుత్వమే ప్రైవేటు వ్యవస్థ లాగా ఉద్యోగుల శ్రమను దోపిడీ చేయడం సిగ్గుచేటని వారికి ఆరోగ్య కార్డులో మహిళలకు ప్రసూతి నెల పలు జీవిత బీమాలు ఇవ్వాలని అన్నారు వీటన్నింటిని సమస్యల పైన ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకపోవడంతో వారు నిరోధిక సమ్మెకు దిగి ఆందోళన చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వ స్పందించకపోవడం చాలా దుర్మార్గమని వారు అన్నారు ఇప్పటికైనా టిఆర్ఎస్ ప్రభుత్వం వలే కాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి వారు కోరుకుంటున్న అటువంటి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కేజీబీవీ విద్యాసంస్థల్లో పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చదువు అందేలా చూడాలని వారు తెలియజేశారు లేని పక్షంలో వారికి అండగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఉంటూ పెద్ద ఎత్తున పోరాటాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతి

ఖమ్మం ,డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ) ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి సందర్భంగా శుక్రవారం నాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగారామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.నిత్య జీవితంలో గణితం అనే అంశంపై విద్యార్థులు తమ ఆలోచనలను ఆవిష్కరించారు.ఆయన గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద గణిత శాస్త్ర విభాగాధిపతి పి.శ్రీనివాస్,, అధ్యాపకులు ఎం.కె.దుర్గాప్రసాద్,ఎస్.శ్రీజ, కె.వి.ఆర్.కె దుర్గ,డా.సీ.హెచ్.శ్రీనివాస్,డా.పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ఫోసిస్ సంస్థను సందర్శించిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు

ఖమ్మం, డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ) ప్రముఖ బహుళజాతి సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ ను తమ కళాశాల మొదటి సంవత్సరం సి.యస్.ఈ. విద్యార్థులు సందర్శించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని పోచారం క్యాంపస్ ను సందర్శించి సాఫ్ట్వేర్ రంగంలో పనితీరును విద్యార్థులు అర్థం చేసుకునేలా సంస్థ ప్రతినిధులు ప్రెజెంటేషన్ ఇచ్చారని తద్వారా సాఫ్ట్వేర్ ప్రాజెక్టుల డెవలప్మెంట్ మరియు టెస్టింగ్ పై అవగాహన కలుగుతుందని వారు తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు ఇన్ఫోసిస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులకు ఈ అవకాశం దొరికిందని, గత సంవత్సరం తాము ఇన్ఫోసిస్ తో చేసుకున్న అవగాహనా ఒప్పందం ఇందుకు దోహదపడింది అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా తమ విద్యార్థులకు ఉచితంగా పలు ఆధునిక కోర్సులు అందించగలిగాం అని వారు తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థకు, టాస్క్ స్టేట్ హెడ్ దినేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ మరియు జనరేటివ్ ఏ ఐ వంటి అడ్వాన్స్ ప్రాజెక్ట్ పై ఇన్ఫోసిస్ ప్రతినిధుల ప్రెజెంటేషన్ తమ విద్యార్థుల ఆలోచనలను మార్చాయని, రానున్న రోజులలో సంస్థ చేపట్టనున్న ప్రాజెక్ట్స్ ఆసక్తిని కలిగించాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. మొదటి సంవత్సరం నుండే విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టించడం ద్వారా భవిష్యత్తులో సమాజ హితమైన ప్రాజెక్ట్ చూడగలమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ సంస్థ రిలేషన్షిప్ మేనేజర్ నివాస్, సిమ్రాన్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డాఎఎ జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

### మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర



ముదిగొండ మండలం డిసెంబర్ 20 వాయిస్ టుడే : శుక్రవారం మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర ముదిగొండ మండలంలోని ఎరువుల షాపులను తనిఖీ చేశారు. అనంతరం ఎరువులు, గిడ్డంగులను తనిఖీ చేసి యాసంగి పంటకు తగిన మోతాదులో ఎరువులను అనగా డి.ఏ.పి, యూరియా మొదలగు ఎరువులను తగిన మోతాదులో రైతులకు అందుబాటులో ఉంచాలని ఎరువుల డీలర్స్ కు సూచించారు. అలాగే వల్లభి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ధాన్యము నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యంలో ఎలాంటి తాలు తట్టే మరియు మట్టి లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. వారి వెంట ముదిగొండ మండల వ్యవసాయ అధికారి టి వేణు,విస్తరణ అధికారి టి రమేష్,ఐకెపి సెంటర్ పల్లపాటి ధనమ్మ తదితరులు ఉన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి పొందాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం బ్యూరో, డిసెంబర్-20 ( వాయిస్ టుడే) : నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ముంపు ప్రాంత పర్ణులకు స్వయం ఉపాధికి ఆర్సిఎం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదలతో ఎన్నో బాధలు పడి, ధైర్యంగా నిలదొక్కుకున్నామన్నారు. నైపుణ్య కార్యక్రమం ద్వారా జీవన రీతిని, పద్ధతిని మార్చుకోనుటకు అవగాహన కలుగుతుందన్నారు. మహిళలు కుట్టుమిషన్, హెూమ్ నర్సింగ్, ఇస్తరాకులు, కప్స్, క్యాండీల్స్, అగరవత్తుల తయారీ, బ్యూటీషియన్ తదితరాల్లో నైపుణ్యం పొంది, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలన్నారు. మనం అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు, సమాజం, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందరూ బాగుంటే, నేనూ బాగుంటాను అనే భావన రావాలన్నారు. కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

నైపుణ్య కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు, అవుట్ సోర్సింగ్ నియామకాల్లో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమానికి వచ్చిన మహిళలను సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరదల్లో ఇండ్లు కొట్టుకుపోవడం, తీవ్ర నష్టం వాటిల్లడం జరిగిందని, ఇండ్ల నిర్మాణానికి మహిళలు కోరగా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్నట్లు, మొదటి విడతగా స్థలాలు ఉన్న వారికి పథక లబ్ధి చేకూర్చనున్నట్లు, దశల వారిగా అర్హులందరికి ఇండ్లు మంజూరులు జరగనున్నట్లు తెలిపారు. కాలనీల్లో రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. అనంతరం రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న మదర్ థెరిస్సా ఓల్డ్ ఏజ్ హెూమ్ ను కలెక్టర్ సందర్శించారు. ఆశ్రమంలో అనాథలకు అందుతున్న సేవలను పరిశీలించారు. వరదల వల్ల దెబ్బతిన్న భవనాలు పరిశీలించారు. నీరు సాఫీగా వెళ్లిపోయేలా కార్యాచరణ చేయాలన్నారు. నష్టానికి ప్రభుత్వం నుండి సహకారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ఫాదర్ తప్పేట శౌరీ వికార జర్నల్, ఫాదర్ మాధ్యు వరప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో పని చేయాలి

## రోడ్డు సేఫ్టీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్, సి.పి



ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ) రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు సేఫ్టీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, సైన్, స్పీడ్ లిమిట్ బోర్డుల ఏర్పాటు, రోడ్డు సేఫ్టీపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్లపై జరిగే ప్రమాదాల నియంత్రణకు మనమంతా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరగడానికి రెండు కారణాలు ఉంటాయని, రోడ్లు బాగా లేకపోవడం, వాహనదారులు నియమాలను అతిక్రమిస్తూ వాహనాలు నడపడం, వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు తయారు చేస్తూ, వాటి అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారిని కూడా ఆహ్వానించాలని, జిల్లాలో ఉన్న స్కూల్ జోన్ ఏరియా లను ట్రాక్ చేయాలని, అక్కడ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని అన్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమించడం వల్ల ప్రజలు రోడ్లపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, వీటి నివారణ కోసం ఫుట్ పాత్ ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లపై నిర్మాణాలకు సంబంధించిన సామాగ్రి ఉంచడం వల్ల వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. జిల్లాలో జరిగే నిర్మాణాల వద్ద ఇటుక, ఇసుకను వారి నిర్మాణ స్థలం పరిధిలో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులు, స్టేట్ రోడ్లు, పంచాయతీ రోడ్లపై అహేతుకమైన స్పీడ్ బంప్ లను పరిశీలించి తొలగించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై బస్సులు ఆగకుండా చూడాలని, బస్సు బే లలో మాత్రమే బస్సులు ఆపేలా చూడాలని, దీనిపై రోడ్డు రవాణా శాఖకు సూచనలు జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

రోడ్డు సేఫ్టీ ప్రమాణాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని అన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం, మరమ్మత్తు పనులు సహేతుకంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులకు రోడ్ సేఫ్టీలో పాటించాల్సిన ప్రమాణాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్.హెచ్ లలో ఎక్కడ స్పీడ్ లిమిట్ బోర్డులు కనపడటం లేదని, వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రోడ్డు లకు సంబంధించి సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీస్ అధికారులు, ఇతర అధికారులు పరిశీలించాలని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలను తగ్గించేందుకు మనం కలిసి పని చేయాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. వైరా బ్రిడ్జి దగ్గర రెగ్యులర్ గా సమస్యలు వస్తున్నాయని , జాతీయ రహదారుల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో నూతన బ్రిడ్జి ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. డివైడర్ లేని రోడ్ల పై రాత్రి సమయాల్లో ప్రయాణం కొంత రిస్క్ ఉందని, ఇటువంటి వివిధ సమస్యలకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్ & బీ ఎస్ఇ హేమలత, జిల్లా రవాణా అధికారి వరప్రసాద్, పోలీస్, రవాణా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పుల్లెల జగన్మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎంపీలకు పాలాభిషేకం

కరీంనగర్ డిసెంబర్ 20(వాయిస్ టుడే)మానేరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు పుల్లెల జగన్మోహన్ ఆధ్వర్యంలో ఈరోజు గన్నేరువరం మండల కేంద్రంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లకు పాలాభిషేకం చేయడం జరిగింది. మానేరు వాగు మీద చొక్కారావు పల్లి నుండి కాజీపూర్ కు వంతెన నిర్మాణానికై ఎమ్మెల్యే ఎంపీ చొరవ తీసుకుంటున్నందున, ఇటీవల బండి సంజయ్ కుమార్ కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరిని ఢిల్లీ లో కలిసి మానేరు నది మీద బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రం ఇవ్వగా నితిన్ గడ్కరి సానుకూలంగా స్పందించడం జరిగింది. గన్నేరువరం మండల అభివృద్ధికై చొరవ తీసుకుంటున్నందున కవ్వంపల్లి సత్యనారాయణ బండి సంజయ్ కుమార్ లకు కృతజ్ఞత పూర్వకంగా గన్నేరువరం మండల ప్రజల పక్షాన మానేరు బ్రిడ్జి సాధన జేఏసీ తరఫున పాలాభిషేకం చేసి, టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దేశరాజు అనిల్ పుల్లెల వేణు చిట్కూరి కొమురయ్య కూన నర్సయ్య రాపోలు రవి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించొద్దు

### తొర్రూరు డీఎస్పీ క్రిష్ణ కిషోర్

దంతాలపల్లి డిసెంబర్20(వాయిస్ టుడే):- పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు, సిబ్బంది వ్యవహరించవద్దని తొర్రూరు డీఎస్పీ క్రిష్ణ కిషోర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. అందులో భాగంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు, స్టేషనుకు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసుల వివరాలు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరును అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలనీ , ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలన్నారు. ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగినట్లుగా పోలీసులు నీజాయితీతో పనిచేయాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం డ్యూటీలో ప్రతిభ కనబర్చిన జన్నయ, స్వాతి, గణేష్ లకు రివార్డ్ అందించారు. ఈ తనిఖీల్లో తొర్రూరు సిఐ కె.జగదీష్, స్థానిక ఎస్సై పి. రాజుతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది

### మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి



తొర్రూరు, డిసెంబర్ 20 వాయిస్ టుడే : ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ (ఏఎంసి) హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలో మహా న్యూస్ టీవీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ దూలం శ్రీనివాస్, మహా న్యూస్ ఛానల్ పాలకుర్తి నియోజకవర్గ ప్రతినిధి పంజాల శ్రీకాంత్ లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడమే కాకుండా ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి చేరవేయడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని అన్నారు. పట్టణంతోపాటు మండలంలో ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని... జర్నలిస్టులందరూ చిన్న సమస్య అయినా మా దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జర్నలిస్టులు నారాయణ రాజు, మెరుగు రమేష్, ప్రసాద్, యాకన్న, శ్రీకాంత్, సంతోష్, రవి, భాస్కర్, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ శాఖ ఫౌండేషన్ డే పోటీలలో కివీ పాటశాల విద్యార్థినీ కీ మొదటి ర్యాంక్

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 20: భారత వాతావరణ శాఖ నిర్వహించిన పోటీలలో కివి పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి లో మొదటి ర్యాంక్ అలాగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. భారత వాతావరణ శాఖ 150 వ ఫౌండేషన్ డే సందర్భంగా నిర్వహించిన పోటీలలో అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ లో గల కివి పాఠశాల విద్యార్థిని రాచర్ల లక్ష్మీ ప్రసన్నకు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం జరిగింది మరియు వచ్చే నెల జనవరి 14 15 తేదీలలో ఢిల్లీ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి నీ లక్ష్మి ఎంపిక కావడం జరిగిందనీ పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని నీ ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ మరియు పాఠశాల డైరెక్టర్ దాసి రజని ప్రత్యేకంగా అభినందించారు.



## మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల మాజీ ఎంపీ నామ విచారం





ఖమ్మం, డిసెంబర్ 20 ( వాయిస్ టుడే ): భారత 6వ ఉప ప్రధాని చౌదరి దేవి లాల్ కుమారుడు ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ విచారం వ్యక్తం చేసారు. శుక్రవారం గురుగ్రామ్‌లో ఓం ప్రకాష్ చౌతాలా గుండెపోటుతో తుదిశ్వాస విడిచారని ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, ప్రజలకు సేవ చేశారు వారి మరణం తీరని లోట అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మంచి వ్యక్తి అని 1989 నుండి 2005 వరకు హర్యానాకు ముఖ్యమంత్రిగా పని చేసారన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నామ గుర్తు చేసుకుంటూ ఆయన రైతుల పక్షపాతి అన్నారు. 15వ లోక్ సభ లో నామ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయాన పలుమార్లు వారి తండ్రి చౌదరి దేవి లాల్ జయంతి వేడుకుల్లో పాల్గొనడం జరిగిందని, ఆ సభల్లో రైతులు భారీగా పాల్గొనే వారని నామ పేర్కొన్నారు. వారి కుటుంబం నుండి దాదాపు మూడు తరాల వారు ప్రజాసేవలో నే వున్నారని ఇప్పుడు నాల్గో తరం ఓం ప్రకాష్ చౌతాలా మనవడు, దుష్యంత్ చౌతాలా, జననాయక్ జనతా పార్టీ నాయకుడు, హర్యానా ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## రాహుల్ గాంధీని వెంటనే అరెస్టు చేయాలి

తొర్రూరు, డిసెంబర్ 20 వాయిస్ టుడే : బీజేపీ సంస్థాగత పర్వం లో భాగంగా తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికల సమావేశం రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ సభాధ్యక్షతన నిర్వహించారు.ఈసమావేశంలో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల ధశమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున పార్లమెంటు వద్ద అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాల నిరసిస్తూ ఎన్డిఏ ఎంపీలందరూ శాంతియుతంగా, పార్లమెంట్ లో నిరసన తెలుయజేస్తుంటే కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీ చాలా దురుసుగా ప్రవర్తించి మాజీ కేంద్ర మంత్రి,సీనియర్ పార్లమెంటేరియన్ సారంగిని నెట్టివేసి గాయాల పాలు చేసినాడు అని వెంటనే రాహుల్ గాంధీ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఒక చేతిలో రాజ్యాంగం పట్టుకుని, పక్కన దౌర్జన్యం చేసే వాళ్లను పెట్టుకొని.. సీనియర్లను, మహిళలను కూడా గౌరవించకుండా రాహుల్ వ్యవహరించారు అని ఆరోపించారు. అంబేద్కర్ ను రెండుసార్లు కక్ష కట్టి ఓడించి పార్లమెంటు లో తన వాయిస్ వినిపించకుండా చేసిన కాంగ్రెస్ పార్టీ గత కొన్ని రోజులుగా తాము అంబేద్కర్ వారసులమంటూ గొప్పలు చెప్పుకొంటూ ఆయన ఆత్మ క్షోభించేలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.ఈ సమావేశం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు,దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శులు రచ్చ కుమార్,మోడపల్లి సోమన్న, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి,కాగు నవీన్, శ్రీకాంత్, నిరంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి,గుండా సురేష్, విశాల్,రాజ్ కుమార్, నవీన్,యాకయ్య,పాండు, శ్రీరాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి

తొర్రూరు, డిసెంబర్ 20 వాయిస్ టుడే : రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని మహబూబాబాద్ డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు, శుక్రవారం హరిపిరాల ఉన్నత పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ చెంచర్ల రాజు పాఠశాల టీచర్స్ సహకారంతో పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 27 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాల సాధనకై పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం అన్నారు. స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు చదువు మీద శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదో తరగతి విద్యార్థులు బెస్ట్ ప్రాక్టీస్ కింద పాఠశాలకు గైర్హాజరు కాకుండా ఉపాధ్యాయులు చూడాలని, పదోతరగతి విద్యార్థులను విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోనీ వారి మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు . కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, ఉపాధ్యాయులు ఎం రవి, కే సుధాకరా చారి, మధుకర్ రెడ్డి ,రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, సిహెచ్ శంకర్, రవీందర్, తస్లీమ సుల్తానా, మహేందర్, డి సంపత్, చంద్ర ప్రకాష్ ,ఆంజనేయులు, పిడి రాజు, ఏ ఏ పీ ఏ సి చైర్మన్ మల్లీశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంటాయపాలెం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

వాయిస్ టుడే తొర్రూర్ డిసెంబర్ 20: జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల కంటాయపాలెం లో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ సొంత ఖర్చులతో అందిస్తున్న పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను మహబూబాబాద్ డిఇఓ రవీందర్ రెడ్డి చేతులమీదుగా అందించడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పరవ తరగతి విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. పదవ తరగతి విద్యార్థులు 90 రోజులు చక్కని ప్రణాళికతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.ఈ సమావేశం లో తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 21 డిసెంబరు 2024



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**లేబర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్**

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 20 : తెలంగాణ ప్రభుత్వం ప్రస్టీ త్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని, లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్లో నమోదు చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు.

ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్లో నమోదు చేస్తున్నారు. శుక్రవారం వరంగల్ పట్టణంలోని 18వ డివిజన్ లేబర్ కాలనీ ప్రాంతంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఒక్క దరఖాస్తూను వదలకుండా సర్వే చేయాలని ఆదేశించారు. సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యు మెంట్లను సిద్ధం చేసుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లతో సహకరించాలని సూచించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలు నమోదుకు ఎంత సమయం పడుతోంది.. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు.. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను అడిగారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్లు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని.. తప్పిదాలకు తావులేకుండా వివరాలు సేకరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సర్వే పారదర్శకంగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలలో కలెక్టర్ తో పాటు కార్పొరేటర్ వస్కుల బాబు, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కాశిబుగ్గ సర్కిల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీ అధ్యక్షులుగా సాంబమూర్తి

**కొమురయ్యను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: వరంగల్, ఖిలా వరంగల్ మండలాల సోషల్ స్టడీస్ ప్రభుత్వ ఉపాధ్యాయుల నూతన కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీ అధ్యక్షుడిగా పెరుమాండ్ల సాంబమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుల నూతన కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీని ఎన్నుకున్నారు. ఉర్సు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ లో కమిటీ అకాడమిక్ అడ్వైజర్ గా సీనియర్ ఉపాధ్యాయులైన ఆడేపు రవీందర్, గౌరవ అధ్యక్షులుగా భూపాల్ రెడ్డి, అధ్యక్షులుగా పెరుమాండ్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎం.బిక్షపతి, కోశాధికారిగా రంగాచారి, ఆర్గనైజర్ గా సి.హెచ్ సంపత్, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, సెక్రటరీగా కె.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా హేమంత్, రాజమౌళి, ప్రగతి కుమార్, కళావతి, వెంకట్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఉర్సు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు (సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్) ఈ. కొమురయ్యను సోషల్ స్టడీస్ నూతన కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ పూసారం అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయులు ఆకుతోట శ్రీనివాస్, కె. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సతీష్, పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దివ్యాంగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

**దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ**
**నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ నరసయ్య**

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 20: అర్హులైన దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ తరఫు డిపో మేనేజర్ కి విన్నవించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులకు 50% మాత్రమే కల్పిస్తున్నారు కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులందరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని నిర్మల్ జిల్లా బస్ డిపో ముందర ధర్నా చేపట్టడం జరిగింది మేము శారీరకంగా మానసికంగా ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము తరుణంలో సకలంగులైన మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు మేము దివ్యాంగులమైన మాకు మీరిచ్చిన ఎన్నికల మేనిఫెస్టో లో మాట ప్రకారం మా దివ్యాంగుల మైన మాకు పూర్తి 100% రాయితీ కల్పించాలని డిపో మేనేజర్ కి తెలుపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సత్తి సాయన్న కో కన్వీనర్ కే ప్రవీణ్ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శి టి ముత్యం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ నరసయ్య కోశాధికారి కే భగవాన్ కే నర్సయ్య సత్యనారాయణ చిన్నక్క సౌమ్య శాంత గాంధారి శ్రీను భోజ రెడ్డి గుండపల్లి నారాయణ జీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.ooo




# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమకేసులా?

**కక్షసాధింపులపై కాదు ప్రజాపాలనపై దృష్టి పెట్టండి**

**కేటీఆర్ నాయకత్వంలో ఐటి, ఇండస్ట్రియల్, ఫార్మా రంగాలు ఎంతో అభివృద్ధి**

**రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే కేటీఆర్ని అరెస్ట్ చేసి చూడు..**

**– మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమకేసులు పెట్టి అరెస్టులు చేయడం తప్ప ప్రజాపాలనపై దృష్టి పెట్టింది లేదని పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన పక్కన పెట్టేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్ల అవినీతి అన్నారు, ఫోన్ టాంపరింగ్ కేసులన్నారు, డ్రగ్స్ అని ఆర్భాటం చేశారు.. కానీ ఏ ఒక్కటి కూడా రుజువు చేయలేక పోయారని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా ఈ –కార్ రేస్ లో అవినీతి అని కొత్త డ్రామా మొదలు పెట్టారని ధర్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వస్తే కొత్త డ్రామా మొదలు పెట్టి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఈ –కార్ రేస్ లో అవినీతి జరిగితే అసెంబ్లీలో చర్చపెట్టమని శుక్రవారం కూడా అసెంబ్లీ లో అడిగితే దానికి సమాధానం లేదు పైగా అసెంబ్లీ సాక్షిగా పేపర్లతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలలో జరిగే ఈ కార్ రేసింగ్ ని ఇండియాలో మన హైదరాబాద్ లో జరిగేలా కృషి చేసిన ఘనత కేటీఆర్ దేనని, ప్రపంచపటంలో తెలంగాణలోని హైదరాబాద్ ని నిలబెట్టిన ఘనత కేటీఆర్ ది అని, కేటీఆర్ నాయకత్వంలో ఐటి, ఇండస్ట్రియల్, ఫార్మా రంగాలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. "వేములవాడ రాజన్న సన్నిధిలో మీటింగ్ పెట్టి నీ ఒక్కని ప్లేట్ భోజనానికి రూ.32వేల బిల్లు పెట్టినావు.. 100 మందికి రూ.32 లక్షల బిల్లు పెట్టారట దానిపైన ఎంక్వైరీ లేదా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు. ఆరునెలల నుండి ఏదో అక్రమ కేసు పెట్టి కేటీఆర్ ని అక్రమ అరెస్ట్ చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే కేటీఆర్ ని అరెస్ట్ చేసి చూడు..ఏమవుతాదో తెలుస్తదని సవాల్ విసిరారు. గ్రామాలలో పర్యటించండి అప్పుడు తెలుస్తది మీ పరిస్థితి..మీ పార్టీ పరిస్థితి.. అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపులు ఆపి ప్రజాపాలనపై, రాష్ర అభివృద్ధికై దృష్టి సారించితే మంచిదని చల్లా ధర్మారెడ్డి హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ ఛైర్మన్ నాగుర్ల వెంకన్న, కుడా మాజీ ఛైర్మన్ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపాలిటీగా స్టేషన్ ఘనపూర్

**అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

**ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: స్టేషన్ ఘనపూర్ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ కళను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అసెంబ్లీ వేదికగా స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువచ్చి స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న జస్టిస్ టి.అమర్నాథ్ గౌడ్,హైకోర్టు న్యాయమూర్తి త్రిపుర



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా హైకోర్టు న్యాయమూర్తి త్రిపుర,జస్టిస్ టి.అమర్నాథ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు.ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక మహా ప్రసాదం లడ్డూను అందజేశారు. న్యాయమూర్తి జస్టిస్ దివ్య విమాన గోపురం బంగారు తాపడము కోసం 50,000/- చెక్కును విరాళంగా అందజేశారు.

## రాజకీయ కక్షతోనే KTRపైన కేసు

**బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డా. కిరణ్ కుమార్**



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 20: నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఫార్ములా%-%ఈ కార్ రేసింగ్లో భాగంగా రాజకీయ కక్షతోనే సీఎం రేవంత్ రెడ్డి సర్కారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేయించారని మండిపడ్డారు. శుక్రవారం భైంసాలో మీడియాతో మాట్లాడుతూ ఈ కార్ రేసింగ్లో కేటీఆర్ అవకతవకలకు పాల్పడ్డారని ప్రభుత్వం పెట్టిన కేసు అక్రమమన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కేటీఆర్ ను చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీలో చర్చ పెడితే సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందన్నారు. తక్షణమే అసెంబ్లీలో చర్చ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన వారిని సన్మానించిన నాతరి స్వామి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 2024 (వాయిస్ టుడే) : టి పి సి సి జాయింట్ కన్వీనర్ నాతరి.స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షునిగా గెలుపొందిన సన్నీ బాబు, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు సొప్పరి.శ్రీకాంత్, కసిపేట మండల అధ్యక్షుడు రాకేష్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ జబీ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కసిపేట మండల మాజీ సర్పంచ్ వేముల.కృష్ణ, దుర్గం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.






## సింగరేణి కార్పొరేట్ ఏరియాలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 20: శుక్రవారం నాడు సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2024 పురస్కరించుకొని కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీలకు ముఖ్య అతిధులుగా గా విచ్చేసిన డి.హరిణి సత్యనారాయణ, జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భముగా నిర్వహించిన పాసింగ్ ద బాల్, మ్యూజికల్ చైర్ బాంబ్ ఇన్ సిటి మొదలైన ఆటల పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా డి.హరిణి సత్యనారాయణ, జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనటం ద్వారా ఆరోగ్యం కూడా మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు రెండూ కూడా సమానం అని అందరూ కూడా ఈ ఆటల పోటీలలో ఉత్యాహం గా పాల్గొనాలని, ఈ పోటీలలో గెలుపొందిన వారికి సోమవారం నాడు ప్రకాశం స్టేడియం నందు నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమములో డి.హరిణి సత్యనారాయణ, జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి , డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వర ప్రసాద రావు, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రెటరీ కే.సుజాత, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు

## డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్ల తరగతులకు హాజరు కావాలన్న ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్

**ఈ నెల 21 నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభం**

**విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచన**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 2, 4, 6 సెమిస్టర్ల తరగతులకు హాజరుకావాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. 1, 3, 5 సెమిస్టర్లు పూర్తి చేసుకున్న బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయని వివరించారు. 21వ తేదీ నుంచి నిర్విరామంగా తరగతులు జరుగుతాయని అందుకు తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కాగా 1, 3, 5 సెమిస్టర్లకు సంబంధించి వాయిదా పడిన మూడు పరీక్షలు ఈ నెల 27, 28, 30వ తేదీలలో యధావిధిగా జరుగుతాయని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి తరగతులకు హాజరుకావాలని, పరీక్షలను కూడా విజయవంతంగా రాయాలని తెలిపారు.